

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com



ముగిసిన అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

- బరిలో 341 మంది అభ్యర్థులు
- మొత్తం 533 నామినేషన్లు,
- అత్యధికంగా పాలకుర్తిలో 39 మంది 58 నామినేషన్లు
- నవంబర్ - 13 న నామినేషన్లు పరిశీలన , 15న ఉపసంహారణ , 30న ఎన్నికలు

నవతెలంగాణ-విలేకర్లు

సార్వత్రిక ఎన్నికలు-2023లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గాల్లో శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలతో పాటు స్వతంత్ర అభ్య ర్థులు బారీగా నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 341మంది అభ్యర్థులు 533 నమినేషన్లు దాఖలు చేశారు. కాగా నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ, 30న ఎన్నికలు, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

▸ వివరాలు 2లో...

కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొరిపల్లి, వడ్డెకొత్తపల్లి, పోచారం, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం, ఉప్పరగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన మంత్రి ఎర్రబెల్లికి ప్రజలు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బతుకమ్మ లతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో ప్రముఖ గాయకులు గిద్దె రామనర్సయ్య, గంగమ్మ, కనుకవ్వ ఆడి,పాడి అలరించారు. ఈ సందర్భంగా

▸ మిగతా 2లో...



మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేస్తా
- నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్

▸ వివరాలు 2లో...

భలే మంచి చౌక బేరము

'అ'సంతృప్తులు..'సం'తృప్తులు
ఎత్తులు పై ఎత్తులు
స్థానిక ప్రజా ప్రతినిధులకు
మంచి డిమాండ్

▸ మిగతా 2లో...



గిరిజనులు, గిరిజనేతరులు నాకు రెండు కండ్లు

- మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి
- కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ-మంగపేట

ములుగు నియోజకవర్గంలోని గిరిజనులు, గిరిజనేతరులు ఇద్దరు తనకు రెండు కళ్ళ వంటి వారని ఏ కంటిని పొడుచుకున్న భాద పడేది నేనేనని కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం మండలానికి వచ్చిన సీతక్క, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి నేతత్వంలో మండల కేంద్రమైన మంగపేట, కొమటిపల్లి,కొత్తూరు మొట్లగూడెం, బోర్ నర్సాపురం, చెరుపల్లి, బిక్షంపేట, తిమ్మంపేట గ్రామాలలో పర్యటించారు. కోమటిపల్లిలో పర్యటించిన సీతక్కకు మంచి ప్రజాధరణ లభించింది. మహిళలు

▸ మిగతా 2లో...



మేమే లోకల్..

- ఢిల్లీ నుండి వచ్చినోళ్లే నాన్ లోకల్..
- మంత్రి సత్యవతి రాథోడ్
- ములుగు అభ్యర్థి నాగజ్యోతి నామినేషన్‌కు హాజరు

▸ మిగతా 2లో...

తూర్పులో బీఆర్ఎస్‌కు భారీ షాక్..?

- డిప్యూటీ మేయర్ సహా ఏడుగురు కార్పోరేటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం..?

▸ మిగతా 13లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం నవంబర్ 11, 2023 www.navatelangana.com

కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

మొదటి పేజీ తరువాయి...

మంత్రి ఎర్రబెల్లి, తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, ఎన్ఆర్ఐ ఎర్రబెల్లి తిరుపతి రెడ్డితో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంద‌ని అన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు అవసరమయ్యే పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. కొన్ని పార్టీల వారు ఎన్నికలప్పుడే వస్తారని విమర్శించారు. కాంగ్రెస్ అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ, ఓట్ల కోసం వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఎలాంటి పింఛను లేని మహిళలకు నెలకు రూపాయలు 3000 అందిస్తామని తెలిపారు. రైతులకు పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరానికి రూ.16,000 ఇస్తామని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధికి పట్టం కట్టాలంటే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, గోపాల్ రావు, సోమేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సుధీర్, పాలకుర్తి యాదగిరిరావు, వేణుగోపాల్ రావు, సర్పంచ్‌లు గాజుల శోభ ప్రసాద్ రావు, సూనావత్ లక్ష్మీ బాలు, చింతల భాస్కర్‌రావు, సుధగాని యాదలక్ష్మి మనోహర్, సలిదండి మంజుల సుధాకర్ పాల్గొన్నారు.

మేమే లోకల్..

ఢిల్లీ నుంచి వచ్చినోళ్లే నాన్‌లోకల్

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్

బడే నాగజ్యోతి నామినేషన్‌కు హాజరు

గట్టమ్మ నుంచి ములుగు వరకు భారీ ర్యాలీ

నవతెలంగాణ- ములుగు

అభివృద్ధి చూసి ములుగు నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నారని, ఈసారి అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. డబ్బు సంచులతో తిరిగేది కాంగ్రెస్ నాయకులేనని, ఢిల్లీ నుంచి వచ్చే రాహుల్, ప్రియాంకా గాంధీలు నాన్ లోకల్ అని, తాము లోకల్ అంటూ వ్యాఖ్యానించారు. శుక్రవారం ములుగులోని గట్టమ్మతల్లికి బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి పూజలు నిర్వహించి నామినేషన్? దాఖలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ములుగు వరకు భారీ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వదిలిన బాణం బడే నాగజ్యోతి అని, అభివృద్ధి చేసేందుకు ములుగుపై ఎక్కువ శ్రద్ధ ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకు పోయి వచ్చిన కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి నీతులు చెబుతున్నారని, కాంగ్రెస్ చేయలేని పని బీఆర్ఎస్ చేసిందన్నారు. ఎన్నో ఏళ్లు ఎదురుచూస్తున్న పోడు పట్టాలు పంచింది మేమని స్పష్టం చేశారు. తండాలు, గూడాలను జీపీలుగా చేశామని, 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంచుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. ములుగులో గులాబీ జెండా ఎగురవేయాలని, మరింత అభివృద్ధిని చేసి చూపిస్తామని మంత్రి సత్యవతి హామీ ఇచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని, డబ్బుల మూటాతో వాళ్ళున్నారు పేదింటి బిడ్డగా నేనున్నానని, నా తండ్రి ప్రభాకర్ పేదల కోసం కష్టపడ్డారని, తండ్రి సమానులైన సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. నా బలం, బలగం అంతా ములుగు ఓటర్లేనని, ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడంతో ములుగులో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, మండలాల ఇన్‌చార్జి సమ్మారావు, జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, జెడ్పీటిసి సకినాల భవాని, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భలే మంచి చౌక బేరము..

'అ'సంతృప్తులు.. 'సం'తృప్తులు ఎత్తులు పైఎత్తులు

స్థానిక ప్రజాప్రతినిధులకు మంచి డిమాండ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు మంచి డిమాండ్ పలుకుతుంది. ఒక్కో స్థానిక ప్రజాప్రతినిధికి ఒక్కో రేటు. సర్పంచ్‌కు ఓ రేటు.. ఎంపిటిసికి ఓ రేటు.. ఎంపిపికి ఓ రేటు.. జడ్పీటీసికి మరో రేటు.. కీలక నేతలకు స్పెషల్ ప్యాకేజీలు దీంతో ఈ ఎన్నికల్లో ప్యాకేజీ స్టార్లు అధికంగా వుండి ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆయారాం గయారాంల రాకపోకలు అధికమయ్యాయి. దీంతో క్షేత్రస్థాయిలో ఈ జంపింగ్ జపాంగ్‌లపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. వీరి కండువలు మార్చుకోవడంపై స్థానిక ఓటర్లు శ్రద్ధ కనపరచకపోవడం గమనార్హం. ఎవరు ఏ రేటుకు అమ్ముడుపోయారు..? ఎవరు ఏ రేటుకు కొనుగోలు చేశారనే విషయం ఆసక్తికరంగా మారాయి. ఈ పార్టీ నుండి ఆ పార్టీకి, ఆ పార్టీ నుండి ఈ పార్టీకి మారడం, అభ్యర్థులు కండువలు మెడలో వేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చి పత్రికలకు విడుదల చేయడం పరిపాటిగా మారింది. వాస్తవంగా చెప్పాలంటే ఇదంతా ఎన్నికల్లో ఓ స్టంట్‌గా మారింది. ఏదేమైనా ఈ ఎన్నికల్లో కండువలు మార్చే నేతల సంఖ్య పెరిగింది. ఏ పార్టీ అధికారం వైపుకు దగ్గర్లో వుందని తెలిస్తే ఆ పార్టీలోకి జంప్ కామన్‌గా మారింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాసనసభ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభానికి ముందే ఆయారాం గయారాంల హడావుడి ప్రారంభమైంది. ఒక్కో నేతకు, ఒక్కో ప్రజాప్రతినిధికి ఒక్కో రేటు నిర్ణయించి మరీ అమ్మకాలు, కొనుగోళు చేయడం అభ్యర్థులకు పరిపాటిగా మారింది. సాధారణ నేతలు, కుల పెద్దలు, వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పీటీసిలు ఇలా ఒక్కొక్కరికి ఒక్కో రేటుతో ప్యాకేజీలు ఇస్తూ వారిని పార్టీలో చేర్పించుకుంటున్నారు. కీలకమనుకునే సర్పంచ్‌కు ఒక్కో చోట రూ.5 లక్షలు ఇచ్చి మరీ పార్టీలో చేర్చుకుంటున్నారు. అదేస్థాయిలో నియోజకవర్గంలో ప్రభావం చూపే నేతలకు రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల మేరకు ఇస్తూ పార్టీలో చేర్చుకోవడం పరిపాటిగా మారింది. కులపెద్దలకు సైతం రూ.10 వేల నుండి రూ.20 వేలు ఇస్తూ పార్టీ కండువలు కప్పుతున్నారు. దీంతో గ్రామస్థాయిలో కండువాల మార్పిడిపై చర్చ సాగుతుంది. బీఆర్ఎస్ గతంలో ఇదే పద్ధతిని అవలంబించి దాన్ని కొనసాగి స్తుండగా, కాంగ్రెస్ పార్టీ సైతం ఇదే తరహాలో బీఆర్ ఎస్ ఎత్తులకు పైఎత్తులు వేస్తూ క్షేత్రస్థాయిలో వాతావ రణాన్ని తమకను కూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తుంది.

అప్రమత్తమైన ఓటర్లు

ప్రధాన రాజకీయ పార్టీలు ముఖ్యంగా బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల కండువ రాజకీయాల నేపథ్యంలో ఓటర్లు మాత్రం అప్రమత్తమయ్యారు. 'ఏ పార్టీ డబ్బులిచ్చినా తీసు కుంటం.. ఏ పార్టీకి వేయాల్నో ఆ పార్టీకే వేస్తమంటున్నారు. ఈసారి అధికారం చేజిక్కించుకోవడానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ లు తీవ్రంగా పోటీపడుతున్న విషయం విదితమే. దీంతో ఓ టుకు భారీగా ఖర్చు చేసే అవకాశాలు సైతం కనిపిస్తున్నా యని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇదే క్ర మంలో ఈసారి ఎన్నికల్లో డబ్బులు ఇచ్చినంత మాత్రాన డబ్బు లిచ్చిన పార్టీకే ఓటు వేసేలా ఓటర్లు కనిపించడం లేదు. దీంతో ఇప్పటికే ఓటర్లు ఏ పార్టీకి ఓటు వేయాలో నిర్ణయిం చుకున్నట్లు కనిపిస్తుంది.

నేతలపై నిఘా..

ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ నేతలపై నిఘా ఏర్పాటు చేసి మరీ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీ నేతలపై అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. అసంతృప్తితో వున్న నేతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి సహకరించే అవకాశాలున్నట్లు అనుమానిస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఈ విషయంలో ఇప్పటికే తమ సన్నిహితుల తో షాడో పార్టీలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి సైతం కొన్ని నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి వుందని తెలుస్తుంది. బీఆర్ఎస్‌కు పాలకుర్తి, వర్ధన్నపేట, పరకాల, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి వుంది. కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, ములుగు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ఉందని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఎదుటి పార్టీ కీలక నేతలను తమవైపు లాక్కోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో త్వరలో తమ ప్రత్యర్థులను ఇరుకునపెట్టే చర్యలకు పాల్పడే అవకాశాలు గణనీయంగా వున్నట్లు తెలుస్తుంది. అభ్యర్థులకు షాకిచ్చేలా పలువురు నేతలు త్వరలోనే పార్టీని వీడి ప్రత్యర్థి పార్టీలో చేరేలా వ్యూహరచన సైతం సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. అదే కార్యరూపం దాలిస్తే ఆయా నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములపై తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు.

ముగిసిన అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

కాగా ఆయా పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు చేపట్టారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని పోటాపోటీగా తరలివచ్చారు. కాగా ఆయా శాఖల అధికారులు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. దీంతో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

నియోజకవర్గం	నామినేషన్లు	అభ్యర్థులు
1. వరంగల్ తూర్పు	51	38
2. వరంగల్ పశ్చిమ	55	35
3. నర్సంపేట	40	23
4. వర్ధన్నపేట	44	26
5. పరకాల	41	34
6. జనగామ	57	32
7. స్టేషన్‌ఘన్‌పూర్	44	28
8. పాలకుర్తి	58	39
9. మహబూబాబాద్	40	22
10. డోర్నకల్	31	19
11. భూపాలపల్లి	44	26
12. ములుగు	28	19
మొత్తం	533	341

గిరిజనులు గిరిజనేతరులు నాకు రెండు కండ్లు...

మొదటి పేజీ తరువాయి...

గ్రామస్తులు సీతక్కకు బ్రహ్మరథం పట్టారు. బోరునర్సాపురం గ్రామంలో శివసత్తులు మేళ తాళాలతో సీతక్కకు స్వాగతం పలికి తమ సమస్యలను విన్నవించారు. అనంతరం ఆ పార్టీ అధ్యక్షుడు జయరాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మీ ఇంటి ఆడబిడ్డగా వచ్చిన నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ములుగు నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో ప్రతి ఇంటిలో వచ్చే స్పందన చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఇక్కడి నుండే రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల నుండి తనను వేరు చేయడానికి అధికార బీఆర్ఎస్ నాయకులు గిరిజనులు, గిరిజనేతరులు అనే వివాదాన్ని సష్టించి ప్రతిపక్ష ఎమ్మెల్యేనైన తనపై కుట్రను పన్ని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇక్కడున్న సమస్యలను పరిష్కరించలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేపై నెట్టేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు ఆరోపించారు. గోదావరికి కరకట్ట నిర్మాణం కోసం అనేకసార్లు అసెంబ్లీలో మాట్లాడిన కూడా బీఆర్ఎస్ మంత్రులు కల్లబొల్లి మాటలు చెప్పి నేటికీ నిర్మాణం చేయలేదన్నారు. మండలంలో ధరణి పేరుతో ఉన్న అసైన్డ్ భూములకు ఉన్న ఆధారాలు పహణీలు కాస్తు కాలాన్ని కూడా పక్కకు పెట్టి రైతులకు కనీసం రుణమాఫీ జరగకుండా రైతుబంధు రాకుండా అడ్డుకున్నది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. పోడు పట్టాలు విశ్వసనీయం కావని వాటికి వారసత్వం లేదని అమ్ముకోవడానికి వీలు లేదన్నారు. ఇలాంటి ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం రావాలంటే కాంగ్రెస్ తోటే సాధ్యమైతుంద జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆక రాధాకష్ణ, అయ్యోరి యానయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నాసిరెడ్డి సాంబ శివరెడ్డి, వల్లిపల్లి శివయ్య, హిదీయతుల్లా, చాద మల్లయ్య, కొడెల నరేష్, ముకురాల నరేందర్, కర్రి నాగేంద్ర బాబు, ఆదినారాయణ, సామ్రాజ్యం పాల్గొన్నారు.

మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

డబ్బుల మూటాతో వాళ్ళున్నారు.. పేదింటి బిడ్డగా నేనున్నాను

ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ములుగును అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతి నామినేషన్ దాఖలు

హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ- ములుగు

మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్నానని,తనను ఆదరించి ఆశీర్వదించాలని ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం నామినేషన్ చివరి రోజు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, జెడ్పీటీసీ భవానితో కలిసి బడే నాగజ్యోతి బీఆర్ఎస్ తరపున నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి అంకిత్‌కు అందజేశారు. ముందుగా గట్టమ్మ తల్లికి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డబ్బుల మూటాతో వాళ్ళున్నారని,పేదింటి బిడ్డగా తానున్నానని అన్నారు. తనకు ఆస్తులు ,పాస్తులు ఏమి లేవని,తన బలం ,బలగం అంతా ప్రజలేనని అన్నారు. తన తండ్రి ప్రభాకర్, తండ్రి సమానులైన సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఎల్లవేళలా తనకు ఉంటాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కు 10 సంవత్సరాల అధికారం ఇచ్చిన ములుగుకు ఏమి చేసిందని ప్రశ్నించారు. ఇన్నేండ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా ,మరో సారి గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు ఒక్క సారి అవకాశం ఇస్తే ,ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

కేసీఆర్ వదిలిన బాణమే బడే నాగజ్యోతి : మంత్రి

ములుగు నియోజక వర్గ అభివృద్ధి కోసం కేసీఆర్ వదిలిన బాణమే బడే నాగజ్యోతి అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడ ఉన్న వారి మనసు ములుగు పైనే ఉంటుందని అన్నారు. అదే మనసుతో ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. తాము ఢిల్లీ నుంచి రాలేదని, ఇక్కడి నుంచి వచ్చిన బిడ్డలమేనని. నోటుకు ఓటు కేసులో జైలుకు పోయి నీతులు వల్లించడం రేవంత్‌కే చెందుతుందని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. తండాలను, గూడాలను గ్రామపంచాయతీలు చేసుకున్నామని, 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంచుకున్నామని, పోడు భూములకు పట్టాలు అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఏం అభివృద్ధి చేసిందో చర్చకు వచ్చే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు.



గులాబీమయమైన ములుగు పట్టణం

బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బడే నాగజ్యోతి నామినేషన్ దాఖలు చేయగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ములుగు జిల్లా కేంద్రం గులాబీ మయంగా మారింది. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావడంతో జిల్లా కేంద్రం కిక్కిరిసి పోయింది. ఎటూ చూసినా బీఆర్ఎస్ కార్యకర్తలతో జిల్లా కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, రాష్ట్ర రహదారుల భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీను, మండలాల ఇన్చార్జ్ సమ్మారావు, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఒడిసి ఎమ్ ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ములుగు ఎంపిపి శ్రీదేవి, వాణిశ్రీ, బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నన్నపునేనికి మద్దతుగా ముస్లింల భారీ ర్యాలీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు మద్దతుగా తూర్పులో ముస్లింలు భారీర్యాలీని చేపట్టారు. తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎ.జబ్బర్ ఆధ్వర్యంలో సుమారుగా 2 వేల పైచిలుకు ముస్లింలు శుక్రవారం భారీ ర్యాలీ చేపట్టారు. తూర్పు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా మజీద్‌ల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కరీమాబాద్ నుండి భారీగా కదిలిన ర్యాలీ శివనగర్ లోని ఎమ్మెల్యే ఇంటి ముందు నుండి చౌరస్తా మీదుగా ఎంజీఎం వరకు ర్యాలీగా వెళ్తూ నరేందర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ ఆయన గెలుపును ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హసన్ అలీ బేగ్, షమీనా, దస్తగిరి, సేమియా సుల్తానా, అంజాద్, సాదిక్, మైబి, ఎండి మూమోర్, జావిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో బీఆర్ఎస్ దే విజయం

- దొంగల ముఠా అంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉంది
- పరకాలలో వారికి స్థానం లేదు : చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం

పరకాలలో బీఆర్ ఎస్‌దే విజయమని, దొంగలంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని వారికి పరకాలలో స్థానంలేదని పరకాల నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని నల్లబెల్లి, నార్లవాయి, ఎల్గురు స్టేషన్, నర్సానగర్,బిక్కోజీనాయక్ తండ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా పరకాలలో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.గత తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసీఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. దొంగాలంతా కాంగ్రెస్‌పార్టీలో చేరారని, మా గెలుపును ఆపడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల దీవెనెలతో గెలవడం, మూడోసారి కేసీఆర్ సిఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పూ లుగు సాగర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బాబు, సర్పంచులు రజిని రాము, సుదర్శనం, రజిత రమేష్, వీం ధ్యారాణి, శత్రునాయక్, ఎంపీటీసీలు సుమలత,సొసైటీ చైర్మన్‌వే ల్పుల కుమారస్వామి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A.NO. 269 OF 2023
IN
O.S.NO. 190 OF 2009

Between:
D. Raghunatham (died per LRs) & others ...Petitioners/Plaintiffs
And
Gotte Rajeshwar Rao (died per LRs) & others ...Respondents/Defendants
To
(Res.No.2)Gotte Vasavi. D/o. Gotte Rajeshwar Rao, Aged: 27 years, Occ: household. Opp: Gaddam Narsaiah Ration Shop, Bheemaram (V), Hasanparthy (M), Warangal (Dist).
(Res.No.3)Konduri Jyothi, W/o. Ramakrishna, Aged: 40 years, Occu: Housewife, R/o. H.No.1-219. Bheemaram (V). Hasanparthy (M), Warangal District.
(Res.No.4)Gotte Padma, W/o. Late Rajeshwar Rao, Aged about: 50 years, Occu: Housewife. Opp: Gaddam Narsaiah Ration Shop, Bheemaram(V), Hasanparthy (M), Warangal(Dist).
(Res.No.5)Gotte Swamynath, S/o. Late Rajeshwar Rao, Aged: Major. Occu: Employee, Opp: Gaddam Narsaiah Ration Shop, Bheemaram (V), Hasanparthy (M), Warangal(Dist).
(Res.No.6) Gotte Laxminath, S/o. Late Rajeshwar Rao, Aged: Major, Occu: Employee, Opp: Gaddam Narsaiah Ration Shop, Bheemaram(V), Hasanparthy (M), Warangal(Dist).

Please take notice that the above named petitioners filed above I.A.No.269 of 2023 under Order 22 Rule 4 C.P.C. and the same is posted for your appearance on **17-11-2023 at 10.30 a.m.** Therefore you all are hereby directed to appear before the above court either in person or through duly authorized advocate and show-cause as to why the above petition should not be allowed, failing which the matter will be heard and decided on merits.

//BY ORDER OF THE COURT//
Y.MANOHER RAO
Advocate for the petitioners
#3-185/1, Kakatiya Colony,
Dt.10-11-2023 **HANAMKONDA**

ఎన్నికల నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లతో సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లతో సిద్దంగా ఉన్నామని జిల్లాఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ కమిషనర్ ఆఫ్‌పోలీస్ అంబరీష్ కిషోర్‌ఝాతో కలసి కేంద్ర ఎన్నికల సాధారణ, పరిశీలకులు ఎస్.షణ్ముఖ రాజన్, పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్, వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్‌లకు ఎన్నికల ఏర్పాట్ల గురించి సిద్ధం చేసిన పటిష్ట ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో 791 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, ఈవీ ఎంల మొదటి రాండమైజాషన్, నియోజకవర్గాల వారీగా మొత్తం 4311 పోలింగ్ సిబ్బంది శిక్షణ పూర్తయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 ఎఫ్ఎస్టీ, 9 ఎస్ఎస్‌టి, 8 విఎస్టి బృందాలను షిఫ్టుల వారిగా నిత్యం గట్టి నిఘా ఉంచుతూ ఎంసిసి పక్కాగా అమలు చేస్తూ ఎలాంటి ధన, వస్తూ రవాణా జరుగకుండా చర్యలు తీసుకొంటు ఇప్ప టికే రూ.82,07,00, 520 లు సీజ్ చేశామన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నిక ల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 250, వాట్స్ అప్ 5, సి విజిల్ ద్వారా 56, సోషల్ మీడియా ద్వారా ఎన్నికలకు సంబంధించిన వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు ఓటర్‌నమోదు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా చేపట్టి జిల్లాలో 791 పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు కల్పించి ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునే విధంగా చూస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాల ద్వారా యువ, వృద్ధ ఓటర్లలో వివిధ ప్రచార మాధ్యమాల, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కలగజేస్తూ, నగరంలో ఓటు నమోదు శాతం పెంచేలా, ప్రజలు స్వేచ్ఛాయుత వాతావర ణంలో ఓటుహక్కు వినియోగించుకొనేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

వరంగల్ సీపీ అంబరీష్‌కిషోర్‌ఝా జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడా నికి తీసుకుంటున్న చర్యలు,సమస్యాత్మక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలు, ఎన్‌ఫో ర్స్ మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితుల గురించి వివరించారు. అనం తరం జనరల్ అబ్జర్వర్ ఎస్.షణ్ముఖరాజన్, పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్, వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్‌లు మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యాన్నీ ఉపయోగించుకొని పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు అందరు తమ ఓటుహక్కును ఉపయోగించుకొనే విధంగా వారికి అవసర మైన చర్యలను తీసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రతి పైసా లెక్కించా లని అన్నారు. ఎలక్షన్‌కు సంబంధించిన చిన్న సంఘటన జరిగినా, ఫిర్యాది వచ్చిన వీడియోగ్రాఫ్, సీసీ కెమెరాలు, సీసీ కెమెరా ఫుటేజ్ డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా ఉండాలని, అధికారులందరూ చాలా జాగ్రత్తగా అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు.

ప్రతి స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ బూత్‌లను ఎల్లపుడు సందర్శిస్తూ, స్థానికులతో సత్సంబంధాలు కలిగి యుండాలని తెలిపారు. అధికారులు ఇన్‌ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించు కోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవ హరించాలని తెలిపారు. ఈ సమావేశంలో రిట ర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ భాషా, అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

మీ బిడ్డను ఆశీర్వదించండి : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-దుగ్గొండి

ఎల్లప్పుడు మీతో ఉండే మీ బిడ్డను, ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని ముద్దనూరు, గుడ్డేలుగులపల్లి,చంద్రయ్య పల్లి, మల్లంపల్లి, బలవంతపు రం, మర్రిపల్లి, మహ్మదాపురం, నారా యణ తండా, తిమ్మంపేట, చలపర్తి, రేకంపల్లి, తొగర్రాయి గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ముందుగా గిర్ని బావి సెంటర్ నుండి ముద్దనూరు వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వ హించారు. ముద్దనూరు గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కరోనా సమయంలో మీకు అండగా నిలిచిన నాయకులు ఎవరో తెలుసన్నారు. నియోజకవర్గ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేశానన్నారు. అరాచకాలు, కబ్జాలు, కాంట్రాక్టర్లు ఏమి తెలియని నిస్వార్థపరుడని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో వైద్యం, విద్య అందుబాటులోకి తీసుకొచ్చాను అన్నారు నాకన్నా ముందు రాజకీయ అధికారం చేపట్టిన వారు ఏమి అభివద్ధి చేశారు చూపాలన్నారు. ఓట్ల కోసం నీచ రాజకీయాలు అవసరం లేదన్నారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ తోకలు నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్లు బట్టు పైడి, ఊరటి మహిపాల్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



OFFICE OF THE RECOVERY OFFICER -I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)
3rd floor Triveni Complex Abids, Hyderabad - 500001

DEMAND NOTICE
NOTICE UNDER SECTION 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961

RC/264/2022 **02.11.2023**

CANARA BANK
Versus
SRI MOTAMARI YAKASAILU

To,
(CD 1). Sri Motamari Yakasailu S/o Sailu, Major, Prop : Yakasailu Transport , H.No. 9-70, G.P. Colony, Inugurthy, Kesamudram, Warangal - 506112,
(CD 2) Sri Ramancha Illaiah, S/o R. Komuraiah, Major, H. No. 3-90, Anantha Sagar, Hasanparthy, Warangal 506371

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERTY TRIBUNAL HYDERABAD (DRT1)** in **OA/244/2021** an amount of **Rs.26,57,757.96ps (Rupees Twenty Six Lakhs Fifty Seven Thousnad Seven Hindred Fifty Seven and Ninty Six Paisa Only)** along with pendentellite and future interest @11,95% Simple Interest (Yearly) w.e.f. **20-10-2021** till realization and costs of **Rs. 59,000/- (Rupees Fifty Nine Thousand Only)** has become due against you (Jointly and Severally/ Fully/ Limited).
2. You are hereby diredted to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned om **07-12-2023 at 10.30 a. m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay.
(a). Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b). All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other proccesses and all other proceddings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal on this date. **02-11-2023**

Recovery Officer
Debts Recovery Tribunal Hyderabad (DRT1)

IN THE COURT OF THE I ADDL DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 891 OF 2022
IN
ARB NO. 742 OF 2018

Between:
Shriram City Union Finance Limited... ...DHR
And
Venkata Narayana Juluri & others
Jdr1) Venkata Narayana Juluri, S/o. Chandraiah, Occ : Junior Asst. in Panchayath Raj Dept. Narsampet of Warangal Rural District.
Jdr2) Subhash Annepu, S/o. Yadagiri, Occ : Junior Assistant in Panchayath Raj Dept, Narsampet of Warangal Rural District.
Jdr3) Uday Kumar Erpula, S/o. Yakub, Occ : SR Asst in Nagara Panchayath Dept Narsampet of Warangal Dist. ...JDRS

Whereas DHR Company above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 24 day of November, 2023, At 10:30 A.M. To show cause why execution should not be granted.

//BY ORDER OF THE COURT//
MK. AMBEDKAR
Advocate for Dhr.
Dt.10-11-2023 **Hanamkonda**

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

సమస్యాత్మక పోలింగ్ బూత్, చెక్‌పోస్ట్‌ల తనిఖీ



నవతెలంగాణ-నడికూడ

పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో పలు సమస్యాత్మక పోలింగ్ బూతులను, చెక్ పోస్ట్ లను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ అరుణాచల్ ప్రదేశ్, డిఐజి జోజోకర్గా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా నడికుడ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను, చెక్ పోస్ట్‌ను పరిశీలించి పోలీస్, అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల సీఐ వెంకటరత్నం, పోలీస్ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : కడియం



నవతెలంగాణ-వేలేరు

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని పల్లెల అభివద్ధి కోసం ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే అభివద్ధి చేసి చూపిస్తానని స్టేషన్ ఘన్‌పూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన సమావేశాలకు హాజరైన కడియం శ్రీహరికి మహిళలు బతుకమ్మ, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో, మోసపూరిత హామీలతో తెలంగాణ రైతులను ఆగంచేస్తుంది కాంగ్రెస్ అన్నారు. రైతులకు 24 గంటలూ కరెంటు, రైతు బీమా, సకాలంలో ఎరువులు, మందులు అందుతున్నాయన్నారు. ఈ పదేళ్లకాలంలో ఎక్కడా కరెంటుకోసం, ఎరువుల కోసం ధర్నాలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇంత మంచి పాలన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి, మూడోసారి అధికారం కట్టబెట్టాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే రాష్ట్రంలో అంధకారం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చాడసరిత, ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవ రెడ్డి, సర్పంచ్‌లు ధర్మారెడ్డి, రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

నవతెలంగాణ-ధర్మసాగర్



హత్య కేసులో నిందితులను శుక్రవారం అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ రాత్రి 8గంటల సమయంలో జానకిపురం గ్రామశివారులోని జామాయిల్ తోటలో షికారుకు వెళ్లిన ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన గండికోట లక్ష్మణ్ (40)ను సాయిపేటకు చెందిన దద్దు రాజయ్య, దద్దు మహేందర్‌లు ఇరువురు లక్ష్మణ్‌పై గొడ్డలితో విచక్షణారహితంగా తల, గొంతు, ఛాతి, వెన్నుపై దాడిచేసి నరికి హత్య చేశారు. సీఐ శ్రీధర్‌రావు నేతృత్వంలోని పోలీసు సిబ్బంది శుక్రవారం ఎలుకుర్తి క్రాస్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డుపై వాహన తనిఖీ నిర్వహిస్తుండగా వీరిరువురు తాసర పడడంతో వారిని నేరస్తులను గుర్తించి, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరుగుతుందని వివరించారు. ఇంతత్వరగానిందితులను పట్టుకోవడానికి కృషిచేసిన సిబ్బందిఆయన అభినందించారు. కార్యక్రమంలో సీఐ శ్రీధర్ రావు, ఎస్సై ఫిలిప్ రాజ్, రైటర్ రవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ విద్యార్థి మృతి

నవతెలంగాణ-శాయంపేట

దసరా సెలవులకు వచ్చిన విద్యార్థి ధైనంపల్లి వంశీ (17) సెలవులు పూర్తయిన, కాలేజీకి వెళ్లడానికి నిరాకరించడంతో తండ్రి మందలించడంతో క్షణి కావేశంలో పురుగుల మందుసేవించి చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన వంశీ విజయవాడలోని పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. దసరా సెలవుల తరువాత తిరిగి కళాశాలకు వెళ్లడానికి నిరాకరించాడు. దీంతో తండ్రి సంపత్ ఉన్నత చదువులు చదివిఉద్యోగం సంపాదించాలని వంశీకి నచ్చజెప్పాడు. ఇక్కడేఉండి పనిచేసి చదువుకుంటా నని వంశీ తండ్రికి చెప్పాడు. దీంతోతండ్రి సర్దిచెప్పి హాస్టల్‌కు వెళ్దామని చెప్ప గా, తన తల్లిదం డ్రులు కళాశాలకు పంపుతారని మనస్థాపం చెంది క్షణికావేశంలో అక్టోబర్ 28న తెల్లవారుజామున 3 గంటలకు పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకోవడంతో గమనించినకుటుంబ సభ్యులు వంశీని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం వంశీ మరణించాడు. వంశీ తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

ప్రజలకు అండగా ఉంటా ఆశీర్వదించండి : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం జీవించే వ్యక్తిగా, నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆశీర్వదించి కారుగుర్తుపై ఓటేసి భారీమెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా వరంగల్ భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తననామినేషన్ వేసిన అనంతరంవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ దీవెనలతో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశామని ప్రజా ఆశీస్సులతో మరోసారి ప్రాతినిథ్యంవహించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఇన్నాళ్లు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ వారికి సేవలు అందించానని అన్నారు.

ప్రజలకు కష్టకాలంలో అండగా ఉంటా..

ప్రపంచాన్ని కుదిపేసిన కరోన సమయంలో కూడా నేను ప్రజల మధ్యలోనే ఉన్నానని దాదాపు 200 మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశానని గుర్తు చేశారు. ఎల్లప్పుడూ ప్రజాక్షేమం కోసమే ఆరాటపడ్డానని అన్నారు.

అభివృద్ధి...అక్రమాలకు మధ్య పోటీ ..

అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ కావాలో అక్రమాలకు దారితీస్తున్న కాంగ్రెస్ బీజేపీ పార్టీ కావలో ప్రజలే నిర్ణయించాలని కోరారు. 2009 స్వరాష్ట్ర సాధనకై ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యే పదవికి సైతం రాజీనామా చేసానని కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలు పారిపోయారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది హనుమకొండ నగరం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించామని బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులతోపాటు వంటగ్యాస్ సిలిండర్ ధరలను పెద్ద మొత్తంలో పెంచి మా మహిళల సోదరిమణుల పై భారం వేస్తే మళ్ళీ మన ప్రభుత్వం ఏర్పడ్డాక గ్యాస్ సిలిండర్ ధరను 400 రూపాయలకే అందిస్తామని కేసీఆర్ గారు భరోసా ఇచ్చారని హనుమకొండ నగరాన్ని హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తున్నామని నియోజకవర్గంలో ఏ మూలన ఏ సమస్య ఉందో నాకు తెలుసునన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. అదేవిధంగా అడ్డా ములాకత్‌కాలనీ దర్శన్ అనే వినూత్న కార్యక్రమాలతో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకై కషి చేస్తున్నాను. మే డే సందర్భంగా మేమాసం మొత్తం కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఆర్థిక భారంతో కార్మికుల పిల్లలు చదువులు మధ్యలో ఆపేస్తే వారికి ఆర్థిక భరోసా కల్పిస్తేవారు ఇప్పుడు కొందరు ఎంబిబిఎస్ ఐఐటీలో సీట్లు సాధించి మంచి స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రజలు ఎప్పుడో ఓటు ఎవరికి వేయాలో నిర్వహించుకున్నారని మళ్ళీ బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతారని ఆశాభవం వ్యక్తం చేశారు. కాంగ్రెస్,బిజెపిలు కళ్ళబొళ్ళు మాటలు నమ్మి మోసపోకుండా బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , మైనార్టీ ఖాదీ బోర్డు చైర్మన్ మౌలనా, 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముఖరాజన్



నవతెలంగాణ-వరంగల్

అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముఖ రాజన్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం గత శుక్రవారం ప్రారంభమై నేడు చివరిరోజు జిడబ్ల్యూఎంసీలోని 106 వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గత శుక్రవారం నుండి ఇప్పటివరకు వేసిన నామినేషన్ల గురించి అర్ ఓ కు అడిగి తెలుసుకుని ఎన్నికల సంఘం నిబంధ నల మేరకు నామినేషన్ ప్రక్రియ పక్కగా జరగా లన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు ఎలెక్టోరల్ పరిశీలన గదిని, నోటీసు బోర్డుపై ప్రదర్శించిన నామినేషన్ల వేసిన వివరాలు, నామినేషన్ల సహా యక కేంద్రాన్ని, అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫి డవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపి, అభ్యర్థి పోటి చేసే పార్టీ గుర్తులు మొదలైనవి పరిశీలించారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదితర అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు, నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్ రిజవ్వాన్ బాషా, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఏఆర్ఓ మహ్మద్ ఇక్బాల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు, సలహాలు, సూచనలకై సంప్రదించాలి ....

వరంగల్ జిల్లాలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్ర తినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థు లు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవ చ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.వరంగల్ జి ల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ తూర్పుశాసన సభ నియోజక వర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా ఎస్.షణ్ముఖరాజన్ మొబైల్‌నంబర్ 6302262778కు సంప్ర దించవచ్చని సూచించారు.అదేవిధంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ మొబైల్ నంబర్ 9390441371 కు ఎన్నికల వ్యయ సంబం ధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని చేయ వచ్చని అన్నారు.వీరిని కాజిపేట లోని ఎన్. ఐ.టి. అతిథి గహంలో ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుండి 5 .00 గంటల మధ్యన నేరుగా కూడ కలువవచ్చని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు జిల్లాలోనే ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు.

పట్టణంలో వోటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు

పట్టణంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. వరంగల్ పట్టణంలోఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లా పాలన యంత్రాంగం చేపడుతున్న చర్యల్లో భాగం గా వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం ఆవర ణలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పీ ప్రావీణ్య వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ అంబరీష్ కిషోర్ ఝా కేంద్ర సాధారణ ఎన్ని కల పరిశీలకులు షణ్ముఖరాజన్ పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్, వ్యయ పరి శీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ లతో కలిసి సెల్ఫీ పాయింట్ ఫోటోలు దిగారు. కలెక్టర్ మాట్లాడుతూ గత 2018, 2019 లోకసభ శాసనసభ ఎన్నికల లో వరంగల్ నగరం లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అయిందని, ఈ ఓటింగ్ శాతాన్ని పట్ట ణంలో ఎందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా, ముఖ్యంగా క్యాంపస్ అంబాసిడర్లను కళాశాలలో నియమించి యువ ఓటర్లు అధికంగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టరేట్లో, ఎంజీఎం ఆసుపత్రి వద్ద, వరంగల్ రైల్వేస్టేషన్ వద్ద సెల్ఫీ పాయింట్లు ఏర్పాట్లు చేసి యువకులను ఆకర్షించి ఓటు నమోదు శాతం పెంచుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నవతెలంగాణ

5

జనగామ

శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

పోలీస్ అబ్జర్వర్‌గా సుజిత్ కుమార్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలు-2023 సందర్భంగా జనగామకు పోలీస్ అబ్జర్వర్‌గా ఐపిఎస్ అధికారి సుజిత్ కుమార్ శుక్రవారం జిల్లాకు రావడంతో కలెక్టరేట్‌లో ఆయనకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య బోకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో ఎన్నికల నిర్వహణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, వెబ్ కాస్టింగ్, వీడియో సర్వే లైన్స్ సిస్టంలను సందర్శించారు. వారి వెంట డిసిపి సీతారాం, ఎసిపి దేవేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఓ రవీందర్ తదతరులు ఉన్నారు.



హమాలీలను మోసం చేసిన బీఆర్ఎస్

- హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి
- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి



నవతెలంగాణ-జనగాం

రాష్ట్రంలో హమాలీ కార్మికులను టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని సీపీఎం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారంపట్టణంలో వాడ వాడ ప్రచారం చేస్తు నాగులకుంటలోహమాలీకార్మికులను కలిసి వారిసమస్యలపైస్పందించి మాట్లాడారు. హమాలీలు వ్యవసాయ మార్కెట్,కూరగాయలు, పండ్ల మార్కెట్, ఎఫ్‌సిఐ, సిమెంట్, గోదాములో సివిల్ సప్లై, జిసిసి, బేవరేజస్, బజారు ముఠా, ఐకెపి, హమాలీలు, గ్రామీణ హమాలీలు, రైస్ మిల్, ఆయిల్ మిల్, రైల్వే, ఆర్టీసీలో పనిచేసే హమాలీల అందరి సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయవలసి ఉందన్నారు. హమాలీల సంక్షేమం కోసం నూతన సెక్రటేరియట్ ప్రారంభత్సోవం సందర్భంగా ముఖ్యమంత్రి తొలిసంతకం చేస్తానని హామీ ఇచ్చిమోసం చేశాడని విమర్శించారు. హమాలీలు తమ ఒంటిపై బరువులు మోసి ఎగుమతులు, దిగు మతులు చేసి ఈ సమాజానికి అన్ని రకాల సరుకులను అందిస్తూ సమాజాభివృద్ధిలో పారిశ్రామిక ఉత్పత్తి రంగాలలో కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. ఇంత చాకిరి చేసిన వీరికి ప్రభుత్వం నుండి పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ ప్రమాద బీమా, ఆరోగ్య భీమా వంటి చట్టబద్ధహక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. తనను గెలిపిస్తే 55 సంవత్సరాల వయసు పైబడిన హమాలీందరికీ కనీసం ఆరు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని చట్టసభల్లో కొట్లాడుతానన్నారు. హమాలీల శ్రమతో ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రైవేట్ మార్కెట్లు ఎఫ్‌సిఐ, సివిల్ సప్లై బేవరేజ్, కోల్డ్ స్టోరేజ్‌ల నుండి కోట్ల రూపాయల ఆధాయం ప్రభుత్వానికి వస్తున్నా హమాలీల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. హమాలీలు ప్రమాదాలకు గురైతే ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదన్నారు. హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు కోసం కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు దాటిన అసంఘటిత కార్మికుల భద్రత కోసం ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల వలే హమాలీలకు కూడా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తనను ఆశీర్వదించి ఓటేసి గెలిపించాక అసెంబ్లీలో కార్మిక, కర్షక సమస్యలపై పోరాడి హక్కులను సాధిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాశ్, పి.ఉపేందర్, నాయకులు కనక చారి, బొట్టు సూరి,యాకయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మాజీ కౌన్సిలర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పట్టణంలోని 16వ వార్డు బీజేపీ మాజీ కౌన్సిలర్ కడకంచి మల్లమ్మ మాజీ శాసన సభ్యులు, డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీలో మల్లమ్మతో పాటు కడకంచి రమేష్, మరో 500మంది బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సంరద్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. మరో నెల రోజుల్లోపే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతోందన్నారు. స్థానికేతరులను తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు సత్యనారాయణరెడ్డి, సుధాకర్, నాయకులు మేడె శ్రీనివాస్, స్టాలిన్, శ్యామ్, ప్రసాద్, అనిల్, 16వ వార్డు కౌన్సిలర్ గాదె పాక రాంచంద్రం తదతరులు పాల్గొన్నారు.

వీవర్స్ కాలనీలో మహిళా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మహిళా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వీవర్స్ కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. 12వ వార్డు కాంగ్రెస్ కాంటెస్ట్ అభ్యర్థి శ్రీరాం సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి తదతరులు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తోంది, ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు కోడం అన్నపూర్ణ, ముని బేగం, కూకట్ల సుజాత, రచ్చ రమ, కాముని స్వప్న, ఎనగందుల అన్నపూర్ణ, నీలిమ తదతరులు పాల్గొన్నారు.

కళ్లెం నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కళ్లెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో కళ్లెం గ్రామ సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ, వార్డ్ మెంబర్స్ మబ్బు హేమలత రవి, ఎర్రబోయిన సత్తయ్య,కోఆప్షన్ నెంబర్స్ మబ్బు సత్యనారాయణ, పుట్ట అరుణ , కళ్లెం పీఏసీఎస్ డైరెక్టర్ తిప్పారపు గణేష్, ప్రవేట్ లెక్చరర్స్ తిప్పారపు శ్రీనివాస్‌లతోపాటు వివిధ పార్టీల నుండి 50 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-లింగాలఘనపురం



కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి సాధ్యమవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6గ్యారంటీ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లాలని అలాగే పలు అంశాలపై సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి నీలం మోహన్, మండల యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్, క్లస్టర్ ఇంచార్జి వాడిచర్ల ఉపసర్పంచ్ చిట్టుకుల వెంకటేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిళ్ల కొమురయ్య, యూత్ నాయకులు గోలన్ కొండ నాగరాజ్, రజినీకాంత్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజక వర్గంలో 25 నామినేషన్లు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలో పోటీ చేయడానికి శుక్రవారం 25 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నిన్నటి వరకు 19మంది నామినేషన్లు దాఖలు కాగా, కేవలం ఈ ఒక్కరోజే 25 నామినేషన్లతో, మొత్తంగా 44 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాసం రామ్మూర్తి తెలిపారు.

రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ ఎస్సీ, ఎస్టీ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ప్రజలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ అనుబంధ సంఘాల ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ యాకయ్య, ధరావత్ యాకూబ్ నాయక్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వేరువేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సభకు వచ్చిన బడుగు, బలహీన వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి తన్ని తన నిజస్వరూపాన్ని నిరూపించుకున్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి అహంకారాన్ని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం సురేష్, మహేందర్, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దయన్న గెలవాలని పూజలు

నవతెలంగాణ-దేవరుప్పుల



ప్రజాదరణ పొందిన నాయకుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని ఆప్పిరెడ్డిపల్లిలో సర్పంచ్ పుల్లిగిళ్ళ సుధాకర్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషిపాక యాకయ్య,ప్రధాన కార్యదర్శి కోటయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ రతన్ నాయకులు పాల్గొన్నారు.

నివేదికలను ఎప్పటికప్పుడు పంపాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.రాజమణి



నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె. రాజమణి, ఐఏఎస్, బచ్చన్నపేట మండలం, కోన్నే క్రాస్ రోడ్ వద్ద స్టాటిక్ సర్వే లైన్స్ టీం చెక్‌పోస్ట్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని, నియోజకవర్గ పరిధిలో ఎన్నికలలో ఏదైనా ఫిర్యాదులు ఉంటే కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తన నెంబర్ 8121278146లో అందుబాటులో ఉంటానని రాజమణి తెలిపారు.

సాధారణ, వ్యయ పరిశీలకుల కేటాయింపు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023 ఎన్నికల నేపథ్యంలో జనగామ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ, వ్యయ పరిశీలకులను ఎన్నికల సంఘం శుక్రవారం కేటాయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ నియోజకవర్గానికి ఐఏఎస్ అధికారి కె.రాజమణిని సాధారణ పరిశీలకునిగా, సహాయకునిగా కృష్ణమూర్తిని, ఐఆర్ఏఎస్ అధికారి ఎస్.గన్నాథ్ ఝూను వ్యవపరిశీలకునిగా, సహాయకునిగా ధూల్మిట్ట తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పని చేస్తున్న రామును, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు సాధరణ పరిశీలకునిగా ఐఏఎస్ అధికారి రవీష్ గుప్తాను, సహాయకులుగా డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రకాశ్‌ను, అనుసంధాన అధికారిగా పెద్దవంగర తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పని చేస్తున్న టి.నరేందర్ రాజును, వ్యవ పరిశీలకునిగా ఐఆర్ఎస్ అధికారి తులేశ్వర్ ప్రసాద్‌ను, సహాయకులుగా లింగాలఘణపురం ఎఆర్ఐ కిషోర్ కుమార్‌ను, అనుసంధాన అధికారిగా కొడకండ్ల ఎఆర్ఐ ఎ.శ్రీనివాస్‌ను, జనగామ జిల్లా పోలీస్ పరిశీలకునిగా ఐపిఎస్ అధికారి సుజిత్ కుమార్‌ను ఎలక్షన్ కమిషన్ కేటాయించింది.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఝాన్సీరెడ్డి

- కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు


నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. శుక్రవారం పాలకుర్తి మండలం గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో పాలకుర్తి, కొండాపురం, బిఖ్యానాయక్ పెద్ద తండా ఉపసర్పంచ్లు తరాల చంద్రబాబు, బానోతు సోమ్లా నాయక్, గుగులోతు బాలు నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోరెడ్డి మల్లారెడ్డి, మంద బాబు, బీఆర్ఎస్ యువజన నాయకులు మంద సతీష్, డాక్టర్ ప్రేమ్ కుమార్‌లతోపాటు మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నవంబరు 3 ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 3న వెలువడే ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. ప్రతీ కార్యకర్త నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, మాచర్ల స్వరూపలతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా నవ్య నామినేషన్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పుట్టింటి అడబిడ్డగా ఆదరించి అవకాశమిస్తే సమాజ సేవలో ఉంటానని, స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం ధర్మసాగర్ మండలం జానకిపురం సర్పంచ్ నవ్య ప్రవీణ్ నామినేషన్ వేశారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ గతంలో వార్డు సభ్యులుగా, ప్రస్తుతం సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు. గ్రామ ఉన్నతికి సుమారు కోటి 50లక్షల రూపాయల వరకు అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు ఉండాలని, మహిళా అంటేనే వంటింటికి పరిమితంకాదని, ప్రజలకు సేవ చేయాలని, బీఆర్ అంబేడ్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నిర్ణయించుకుని ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. మహిళలపై అణచివేత నిర్మూలనకై, అందరూ సమానమేనని భావించాలని నినాదం, ఒక్కసారి అవకాశం కల్పిస్తేప్రజల కష్టసుఖాలలో ప్రజల పక్షాన నిలబడి సేవ చేస్తానని అన్నారు.

c m y k

కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు జరిగే పోలింగ్ లెక్కింపుకు ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 101 డోర్నకల్ నియోజకవర్గం, 102 మహబూబాబాద్ నియోజకవర్గంలలో పోలైన ఓట్లను డిసెంబర్ మూడో తేదీన లెక్కింపుకు ప్రణాళిక బద్దంగా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేందుకు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సుల భద్రతతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, సాధారణ ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు, పోలింగ్ ఏజెంట్స్‌కు ఏర్పాట్లు ఎలక్షన్ అబ్జర్వర్లు రిటర్నింగ్ అధికారులకు, సీసీ కెమెరా ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. మీడియా సెంటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సెంటర్‌లో డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు సమాచారం డిపిఆర్‌ఓకు అందించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కలెక్టరు వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, డిఎస్పి సత్యనారాయణ, ఏడిఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, మహబూబాబాద్, కురవి, నెల్లికుదురు తహసిల్దార్లు భగవాన్ రెడ్డి సునీల్ రెడ్డి రాజు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, రెవెన్యూ పోలీస్ సర్వే శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాయల ఫకీర్ మాటలు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-కొత్తగూడ



ఎన్నికలు రాగానే పథకాల పేరుతో వచ్చి ఓట్లు గడించి గద్దెనెక్కి ప్రజల ఆస్తులను సొమ్ము చేసుకోవాలని చూస్తున్న మాయల పకీర్ మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి, షాప్ షాప్ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌ను కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కుబేరుని దోచుకొని తన గల్లా పెట్టెలో వేసుకున్నాడని ఆరోపించారు. స్వరాష్ట్ర మచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న నిరుద్యోగి ఇంకా నిరుద్యోగిగానే ఉన్నాడన్నారు. కాంగ్రెస్ వస్తేనే నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. ప్రజలు విద్యార్థులు,కార్మికులు, రైతులు ఉద్యోగులు ఇలా అందరూ సంతోషంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి ములుగు ఎమ్మెల్యేగా సీతక్కను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ వీరనేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ మల్లెల రణధీర్, ఎంపీటీసీ హలవత్ సాలుకి సురేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల గట్టయ్య, గ్రామఅధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, యూత్ నాయకులు కంగాల రాజశేఖర్, కంగాల నాగరాజు, రామటెంకి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-గంగారం

గంగారం మండలం కేంద్రంలోని పలు గ్రామాలలో గడపగడప కు కాంగ్రెస్ అనే నినాదంతో మర్రి గూడెం పరిధిలోని కామారం, బర్లమల్లయ్యగుంపులో ఆరు గ్యారంటీల డిక్లరేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ఎంపిపి సువర్ణ పాక సరోజన జగ్గారావు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ శాసన సభ సభ్యురాలు డాక్టర్ అనసూయ సీతక్క కోడలు కుసుమంజలి సూర్య హాజరై మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల కలను, లక్ష కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌ను కాంట్రాక్ట్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్ట్ రుపంలో కుబేరునివలే యాభై వేల కోట్ల రూపాయలను దోచుకొని, ఎలక్షన్‌లు రావడంతో పథకాల పేరుతో వచ్చి ఓట్లు గడించిగద్దెనెక్కి ప్రజల స్థిరస్తులనుకూడా అన్ని అమ్మకోని సోమ్ము చేసుకోవాలని చూస్తున్నాడని, ఇలాంటి మాయల ఫకిర్ మాటలు నమ్మి మొసపోవద్దని, బిఆర్‌యస్ నాయకులను తరిమి కోట్టలన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశ్నించే గొంతును అధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి దనసరి కమలహాసన్, మర్రిగూడెం సర్పంచ్ మద్దెల సాంబయ్య, జనగాం రామస్వామి, ఈక రాంచందర్, ఈక సతీష్, సునారి బాబు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాలకుర్తి ప్రజలకు కృతజ్ఞతలు

- ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ విజయభేరి సభ విజయవంతానికి ఎంతో మంది కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు కృషి చేశారని, యశస్విని రెడ్డిని అభ్యర్థినిగా అంగీకరించి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. విజయభేరి సభ మేడారం జాతరను తలపించిందని, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాకతో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో తండాలు, గ్రామాల నుంచి ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలి వచ్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకిరాల హరి ప్రసాద్, నెమరుగముల ప్రవీణ్ రావు, నెహ్రూ నాయక్, అశోక్ గౌడ్, సురేందర్ రాజు, మెరుగు మల్లేశం గౌడ్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-గూడూరు



గత తొమ్మిది ఏళ్లలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలో మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, ఏపూరు, దామరవంచ, చాక్రు తండ, దుబ్బ గూడెం గోవిందపురం గ్రామాలలో శంకర్ నాయక్ ప్రచారం కొనసాగించారు. గ్రామ గ్రామాన ప్రజలు నీరాజనాలు తెలుపుతూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు ఏపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వాంకుడోత్ మౌనిక దిలీప్ శంకర్ నాయక్ వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఇంటింట ప్రచారంలో భాగంగా గ్రామాలలో ఓటర్లందరినీ ఓట్లను అభ్యర్థించారు. దామరవంచ గ్రామంలో పలు పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ గత పాలకుల వల్ల వెనుకబడిపోయిన తెలంగాణను సాధించుకున్న తర్వాత తొమ్మిది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి అవకాశం ఇస్తే తప్పనిసరిగా మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో ముందు ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజల కష్టసుఖాలపై అవగాహన లేని నాయకులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని, ప్రజలు సేవకుడిగా పనిచేస్తానని అవకాశం తప్పక కల్పించాలని వేడుకున్నారు.సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ఇంటింటికి తెలంగాణ ప్రభుత్వంలోనే అందాయని ఓటర్లు ప్రజలు తప్పక గుర్తుంచుకొని 30న జరిగే ఎన్నికల్లో ప్రజాతీర్పుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ప్రతీ టిఆర్ఎస్ గ్రామస్థాయి కార్యకర్త సైనికుల పని చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఓటు వేయించి గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్రనాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పీకో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వైస్ ఎంపీపీ ఆరవీరన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, నాయకులు ఉద్యమకారుడు రామన్న నాయక్, భూక్య సురేష్, కోడి రవి, నరసింహ నాయక్, జలగం సంపత్ రావు, ఐలబోయిన సమ్మక్క, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి సోమనసింహారెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో పార్టీ అధ్యక్షుడు రెడ్డెబోయిన గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎర్రబెల్లికి భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి విక్రం రెడ్డి, పసులేటి వెంకట్రామయ్య, దంతాలపల్లి సాయిలు, గిరగాని ఐలయ్య, కొడకంటి శ్రీనివాస్, పొడిశెట్టిసైదులు, గిరగాని రవి, లింగయ్య, సోమయ్య, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

తొర్రూరు : తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య,స్థానిక కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల హామీ పత్రాలను అందజేసి ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎర్రబెల్లి దయాకర్ రావుతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రెడ్డబోయినమహేష్,నాయకులు యశ్వంత్,మండల సోమక్క,వెంకటయ్య, సతీష్, మడి పెద్ది సమ్మక్క, ఇండ్ల సమ్మక్క సైదమ్మ రెడబోయిన అరుణ, మధు, పద్మ, చింతల వెంకన్న, విక్రం, ప్రవీణ్, శోభన, చంద్రమూర్తి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ మురళీ నాయక్‌కు

సీపీఐ మద్దతు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్‌కు తమ మద్దతు ఇస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి ప్రకటించారు. శుక్రవారం మహబూబాబాద్ సీపీఐ కార్యాలయానికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ వెళ్లి మద్దతు కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి ఆధ్వర్యంలో సీపీఐ శ్రేణులు కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాకు ఘనస్వాగతం పలికి శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా విజయసారధి మాట్లాడుతూ కాంగ్రెస్ సీపీఐ పొత్తు ఖరారు అయిన నేపథ్యంలో మానుకోటలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు తాము పని చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించాలని పిలుపునిచ్చారు. మురళి నాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉమా మురళి నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టగంటి రామ్ రెడ్డి, సీపీఐ నాయకులు పెరుగు కుమార్, రేషపళ్ళీ నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వరిపెల్లి వెంకన్న, తండ సందీప్, చొప్పరి శేకర్, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, బానోత్ లింగ్య నాయక్, మాలోత్ రవీందర్, యాకయ్య, బాలాజీ, నరేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఉద్యమ ద్రోహులకు పదవులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



మండలంలో కీలకంగా పనిచేస్తూ ఉద్యమంలో కేసులను అనుభవిస్తూ 12 సంవత్సరాలుగా కోర్టు చుట్టూ అనేక ఇబ్బందులు కోరుచుకొని తిరుగుతున్నప్పటికీ నేటికీ వారికీ ఏలాంటి ఆదరణ లేకపోవడం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనే పనిచేయటమే వాళ్ళకిశాపంగా మారిన పరిస్థితి. రాష్ట్రం సాధించి తొమ్మిది సంవత్సరాలై రెండుసార్లు ముఖ్యమంత్రి పదవులు అనుభవించిన మూడోసారి హ్యాట్రిక్ కోసం తహతహలాడుతున్న తరుణంలో ఉద్యమకారుల పరిస్థితి ఆగమ్మగోచరంగా ఉంది. నేటికీ కోర్టుచుట్టు తిరుగుతూ సొంతఖర్చులతో హాజరవుతున్నటువంటి పరిస్థితి. ఊరిలో ఉపాధి లేక వలసకు వెళ్ళినటువంటి కార్మికులు తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు మారుతాయి అని చెప్పి అనుకున్నారు. కానీ నేడు ఉద్యమ కేసు నిమిత్తం హనుమకొండ కోర్టుకు హాజరైన కేసముద్రం ఉద్యమకారులు బట్టు శ్రీనివాస్, వేల్పులరేవంత్, కొంతం సూర్యనారాయణ, చిలుకూరి కరుణాకర్, ఠాగూర్ సతీష్, శివారపు శ్రీధర్, నరసింగం యాదగిరిలు ఆవేదన వ్యక్తం చేశారు.

జ్యోతక్క గెలుపే మా మా లక్ష్యం : బీఆర్ఎస్

నవతెలంగాణ-కొత్తగూడ

ములుగు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతక్క గెలుపే మాలక్ష్యమని సాదిరెడ్డిపల్లి టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పూసుకూరి సంపత్ రావు అన్నారు. శుక్రవారం ములుగు నియోజకవర్గ కేంద్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి నామినేషన్ సందర్భంగా సాదిరెడ్డిపల్లి నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతక్కను గెలిపించేంతవరకు మేము నిద్రపోమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొలిపాక సదానందం, ప్రధాన కార్యదర్శి చీర యుగంధర్,మహిళా అధ్యక్షురాలు పులుసం స్వరూప, కత్తుల కుమారస్వామి, వట్టం పాపయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా మడే పూర్ణిమ నామినేషన్



నవతెలంగాణ -ములుగు

ములుగు కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా మడే పూర్ణిమ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మడే పూర్ణిమ మాట్లాడుతూ నా కుటుంబ నేపథ్యం కాంగ్రెస్ పార్టీ మా తండ్రి నుండి మొదలు కొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడం జరిగిందని, ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుల నుండి మొదలు కొని ప్రోఫెసర్ల వరకు తనకు బంధువర్గం కలదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది తనకు మద్దతుఇవ్వడానికి ఓట్లు వేయడానికి సిద్ధం గా ఉన్నారన్నారు. బంధువులు నన్ను గెలిపించడానికి ముందుకు వస్తున్నారని, ప్రజలు తనను అశీర్య దించి ఓట్లు వేస్తే అభివృద్ధి కచ్చితం గా చేస్తానని అన్నారు. నాదగ్గర అక్రమంగా సంపాదించిన డబ్బు లేదని, ప్రజా సమస్యలను పట్టించుకొని వారికి అండగా నిలిచే ధైర్యం, పరిష్కరించే జ్ఞానం ఉన్నదన్నారు. ములుగు ప్రజలు తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ కండువా కప్పుకున్న మైనార్టీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని మైనారిటీలు అధిక సంఖ్యలో శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జిలు జెట్టి సోమయ్య, తేల హరి ప్రసాద్, పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో వందలాదిగా మైనార్టీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొత్తం 70 మందికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి సీతక్క ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని అన్నారు. అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన బీఆర్ఎస్ నేతలు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానిక కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు...

- **కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల పెళ్లి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు**

నవతెలంగాణ -ములుగు



ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నుంచి వలసల జోరు కొనసాగుతుంది. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన మాజీ నీటి సంఘం చైర్మన్, ప్రస్తుత వార్డ్ మెంబర్ బైకాని ఐలయ్య ,బండారుపల్లి ఉప సర్పంచ్ డోంగరి మహేందర్, వార్డ్ మెంబర్ డోంగరి రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గందే శ్రీను, మండల బిసి సెల్ అధ్యక్షులు ఓం ప్రకాష్, బండారుపల్లి మాజీ సర్పంచ్ జంజీరాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలపై కాంగ్రెస్ ప్రచారం..

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం రాపల్లికోటలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి శుక్రవారం గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని మండల నాయకులు అన్నారు. అలాగే పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాపల్లికోట గ్రామ శాఖ అధ్యక్షులు కల్ల గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కాత్రేవుల నవీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల తిరుపతి, బొగ్గుల చంద్రయ్య, అట్టెం రాజు, బట్టి శ్రీను, కాటవేని రాజయ్య, వార్డు మెంబర్ బట్టి సతీష్, గ్రామ శాఖ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పంచిక సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో యువకుల చేరిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ ఎస్ పార్టీ నుండి వనం రాకేష్ వీణవంక సునీల్ ల ఆధ్వర్యంలో 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ అధ్యక్షుడు క్యాత రాజు రమేష్ సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దింపేం దుకు ప్రతి పౌరుడు కంకణబద్ధుడు కావాలని పిలుపునిచ్చారు. యువతను నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికల్లో తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడిదల ప్రకాష్ రావు, కొత్తూరి రవీందర్ రెడ్డి, ఎండి రఫీ, నీరటి మహేందర్, బండారి బిక్షపతి, గుండారపు తిరుపతి, పొలంపల్లి శంకర్, దేవునూరి నరేష్, దేవునూరి మధు, ఎల్దండి ప్రకాశం, మణికర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే ప్రజలకు మేలు : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమం వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట, ఏలేటి రామయ్య పల్లె, కైలాపూర్, చింతకుంట రామయ్య పల్లి, చిట్యాల, రామచంద్రాపురం గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏలేటి రామయ్య పల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పనితీరు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం పనితీరు చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవని గుర్తు చేశారు. గతంలో మూడు గంటలు కరెంటు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గంటలు ఇస్తానని చెప్పడం విడ్డూరమన్నారు. నేడు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో సస్యశ్యామలంగా చేసింది కేసీఆర్ నాయకత్వంలోనని ప్రజలకు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. ప్రజలు ఆలోచించి తనను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావ వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ సరోజనా లింగరెడ్డి, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

మంథని నియోజకవర్గం గుండాలకు, రౌడీలకు అడ్డాగా మారింది

- **బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా..**

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



మంథని నియోజకవర్గము గుండాలకు, రౌడీలకు అడ్డాగా మారిందని బీఎస్పీ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్తి చల్లా నారాయణరెడ్డి ఆరోపించారు.శుక్రవారం మంథనిలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ వేయడానికి పాద యాత్రగా ర్యాలీగా వెళ్తున్న క్రమంలో తనపై హత్యాహత్నం చేయడానికి ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన నామినేషన్ ప్రక్రియలో భాగంగా తనను ఆశీర్వదించడానికీ వచ్చిన జనసంద్రోహన్ని చూసి ఓర్వలేక నన్ను హత మార్చడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని రోజుల క్రితం కొండగట్టులో బందావన్ రిసార్ట్స్ లో సమావేశం ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో తన గన్‌మెన్‌లను తొలగించి, తనను హత మార్చడానికి కుట్రలు చేసారన్నారు. ఈ కుట్రలు ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదేన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గుండాగిరి, హత్యలు, అక్రమాలు, అరాచకాలు చేస్తున్న నాయకులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.

బీఆర్ఎస్‌లోకి బారీగా చేరికలు

నవతెలంగగాణ-మహాదేవపూర్



గ్రామం నుంచి పలువురు భీఆర్ఎస్ లో చేరడం జరిగింది బీఆర్ఎస్‌లో రోజురోజుకు చేరికలు పెరుగుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంథని నియోజ కవర్గంలోని తూర్పు మండలాలతోపాటు రామగిరి,కమాన్‌పూర్, మహాదేవ పూర్, కాటారం,ముత్తారం మండలాలకు చెందిన పలువురు శుక్రవారం బీఆర్ ఎస్ గూటికి చేరారు. కాన్సాయిపేట, ఎక్లాస్ పూర్, మహాదేవపూర్, రెగులగుడెం 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని అన్నారు. అభివృద్ధి, సేవ చేసే బీఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్ మండల నాయకులు పాల్గొన్నారు.

భారీగా తరలిన గులాబీ శ్రేణులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

శుక్రవారం నాగజ్యోతి నామినేషన్ పర్వానికి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ముందుగా ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, సమన్వయ కమిటీ ప్రతినిధి బూర సురేందర్ జెండా ఊపి వాహన శ్రేణులను తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి సురేందం మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పోరాడుతున్నామని అన్నారు. నాగజ్యోతి గెలిపే మా టార్గెట్ అని దానికోసం శక్తి వంచన లేకుండా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తున్నారని దాని ఫలితమే ఇవాళ గులాబి శ్రేణులు భారీ సంఖ్యలో నామినేషన్ పర్వానికి ములుగు తరలి వెళ్లడం జరిగిందని అన్నారు.

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి నామినేషన్ ఘట్టానికి మండలం నుండి ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురపనేని సాయి కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు భారీగా తరలి వెళ్లారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో కార్యకర్తలను నాయకులను ప్రజలను సమీకరించడంలో సఫలీకృతమయ్యారు. ఇందుకు గత రెండు రోజులుగా నాయకులు కసరత్తు చేశారు. భవిష్యత్తులో పార్టీ బలం మరింత పెరిగిందని నాయకులు అన్నారు. మండలం నుండి బడే నాగజ్యోతికి భారీ మెజార్టీ అందించి పెడతామని మండల అధ్యక్షుడు సూరపనేనీ సాయికుమార్ అన్నారు. కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచార రథం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార రథంను శుక్రవారం ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజ బాపు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు కటకం అశోక్ , మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి ,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఏజాస్ అహ్మద్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముక్తేష్, సీనియర్ నాయకులు శివరాజు గారు, యూత్ నాయకులు సొహైల్, రాజేష్, మెహరాజ్, ఆర్బాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



యువతరం రాజకీయాలు కావాలి

- **బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న**

నవతెలంగాణ- ములుగు

వారసత్వ రాజకీయాలు కాదు యువతర రాజకీయాలు కావాలనీ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న పిలుపునిచ్చారు. శుక్రవారం జంపన్న నామినేషన్ అనంతరం వినూత్న ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్పు కోసం యువత కదిలి రావాలని అన్నారు. మీ భవిష్యత్తు బాగుండాలంటే ఏనుగు గుర్తుకు ఓటేయాలన్నారు. అనంతరం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి యువకులు బిఎస్పి లో భారీగా చేరారు.ములుగు జిల్లా బిఎస్పి పార్టీ అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న, జిల్లా ఇన్‌చార్జి విరబోయిన రాజేందర్, పసులది ముఖేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గుండారపు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్, ములుగు మండల అధ్యక్షులు రమేష్, పాల్గొన్నారు.

ఓటు వినియోగించుకోవాలి


- **కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కాటారం డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని నాచారం, అన్ సాన్ పల్లి గ్రామాల్లో ప్రజలకు ఎన్నికల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. గొడవలు జరిగితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ రంజిత్ రావు, కొయ్యూరు ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల గడప గడపకు విస్తతంగా ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రవే శపెట్టిన మేనిఫెస్టో కార్డులను ఇంటింటా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే పథకాలే కాకుండా పుట్ట పేదలకు సొంతగా ఆర్థిక సహాయాలు, పెళ్లిళ్లు చేసిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట రాజేశ్వరావు, బీఆర్ఎస్ నాయకులు యాదగిరిరావు, అక్కినబోయిన సమ్మయ్య ముదిరాజ్, పట్టి రాజమ్మ రౌతు భీమయ్య, పంతకాని సురేష్, ఇండ్ల సారయ్య, మద్యాల లక్ష్మణ్, గంధం రవి, తోకల సమ్మయ్య, చెన్నవేణి తిరుపతి, పోతారజు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడి మృతి

నవతెలంగాణ-రేగొండ

విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి చెందిన సంఘటన రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మ్యాదర బోయిన కొము రయ్య రజిత దంపతుల కుమారుడు రణధీర్ (21) ఉదయం మిర్చి పంటకు పంపు (స్ప్రే చేసేందుకు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. నీటి తొట్టిలో నీళ్లు నింపేందుకు విద్యుత్తు మోటర్ వేయగా ప్రమాదవశాత్తు కరెంటు తీగ చేతికి తగిలి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే కరెంటు తీగలు వేలాడి, విద్యుత్ షాకుకు గురై తమ కుమారుడు మృతి చెందారని మృతుడి తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి రేగొండ సబ్ స్టేషన్ ముందు మృతదేహాన్ని తీసుకొని వచ్చి పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి ధర్నా రాస్తా రోకో చేశారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఎస్సై ఫోన్లో మాట్లాడి తమకు న్యాయం చేస్తామని తెలిపారు. మృతుడి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

● జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాధారణ ఎన్నికల నామి నేషన్ చివరి రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూ పాలపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరైనా పత్రాలలో తప్పుడు నివేదిక సమర్పించినట్లైతే 13 తేదిన స్క్రూటి నింగ్ లోగా సంబంధిత అభ్యర్థులకు సమాచారం అందిస్తే వారికి సరైన పత్రాలు అందించే సమయం ఉంటుందని అన్నారు . అధికారులు దాఖలైన నామినేషన్ పత్రాలను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల కు సంక్షిప్త సమాచారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థుల నేర చరిత వివరాలు న్యూస్ పేపర్ లలో ప్రచురించే లా చూడాలన్నారు. ఎన్నికల్లో నిబద్ధత తో పనిచేసి పోటీ చేసే అభ్యర్థులకు ఏ సందేహం కలిగిన జవాబు దారు లుగా పనిచేయాలని కోరారు. ఈ కరార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి రమాదేవి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి

● ములుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు



నవతెలంగాణ- ములుగు

ఎన్నికల విధులను అధికారులు సమన్వయంతో నిర్వహిస్తూ, ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ములుగు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ అ న్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన ఎన్నికల సాధారణ పరిశీ లకులు సవిన్ బన్సల్ కు జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మొక్కను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరుతెన్నుల గురించి కలెక్టర్ వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకై చేపడుతున్న కార్యకలాపాల గురించి తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, ఎన్నికల పోలీస్ పర్యవేక్ష కులు అంజన్ చక్రబోర్తి, ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం కలిసి లతో పరిశీలిం చారు. ఎన్ని ఈవీఎంలు భద్రపరుస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, డిఎస్ వెంకన్న, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో కొండాయ్ వాగు పై

తాత్కాలిక రోడ్డు నిర్మాణం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి దొడ్ల మధ్య జంపన్నవాగు పై బ్రిడ్జి కూలిపోగా నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐలాపురం, కొండాయి, మల్యాలకు పోలింగ్ బాక్స్‌లను వాహనాల్లో తరలించేందుకు వాగుపై తాత్కాలిక రోడ్డు నిర్మాణం కోసం ఆర్అండ్‌బీశాఖ నుంచి రూ. 20లక్షలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎస్సై, గుర్రం కృష్ణప్రసాద్, ఆర్అండ్‌బీ ఏఈఈ రాజేష్‌లు జంపన్నవాగు నీటి లోతు, రోడ్డు నిర్మించే ప్రాంతాలను పరిశీలించారు. జంపన్నవాగు పై 150 మీటర్ల మేర రోడ్డు నిర్మించేందుకు ఆర్అండ్‌బీ రూ.20లక్షలు ఖర్చు చేయ నుంది. వాగులో 60 మీటర్ల నిర్మాణం, మిగతా ఇరువైపుల రోడ్డును నిర్మించ నున్నారు. అయితే నవంబర్ 30 ఎన్నికలకు బ్యాలెట్ బ్యాక్సులు, పోలింగ్ సి బ్బంది తరలించడానికి ఈ రోడ్డును వేగంగా నిర్మించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే మేడారం జాతరకు ప్రైవేటు వాహనాలను సైతం ఈ రోడ్డుపై నుంచి నడిపించాలనే ఉద్దేశంతో ఈ రోడ్డును డిజైన్ చేస్తు న్నారు. ఇటు ఎన్నికలు సమయం దగ్గరపడడంతో ఆర్అండ్‌బీశాఖ పనులను వేగవంతం చేయడానికి తగిన చర్యలు చేపట్టనుంది.

ఒక్క అవకాశం ఇవ్వండి పాలేరుగా పని చేస్తా ...

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీఎస్ఆర్

నవతెలంగాణ-రేగొండ



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వండి మీ కుటుంబ పెద్ద కొడుకుల, పాలేరుగా పనిచేస్తానని భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్య నారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని దమ్మన్నపేట రాయపల్లి కనపర్తి నాగుర్లపల్లి రేపాకపల్లి నర్సింగాపూర్ రేపాక పోచంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా దీవెన యాత్ర కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో కొనసాగా గండ్ర సత్యనారాయణరావు హాజరై ఆయా గ్రామాల్లో తిరుగుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్నర్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణరెడ్డి ఆస్తులను కాపాడుకో వడానికి సమయం సరిపోతుందని ప్రజలకు సేవ చేయలేరని అన్నారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని ప్రజలకుసేవ చేయడమే లక్ష్యం అన్నారు. ఒక్క సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల మేనిఫెస్టో గ్రామాల్లోని ప్రతి గడ పగడపకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ మరో మారు ప్రజలను మోసం చేసి అధికారం లోకి రావాలని చూస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అన్నారు. అనంతరం రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఇప్పకాయల ప్రమీల సాంబయ్యతోపాటు 20 మంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి గండ్ర సత్యనారాయణ కండువా కప్పి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో గాజర్ల అశోక్, కాసర్ల రామ్ రెడ్డి , అప్పం కిషన్, చాద రఘునాథరెడ్డి, పత్తి ప్రభాకర్, గుటోజు కిష్టయ్య, పున్నం రవి, మేకల భిక్షపతి కొలేపాక సాంబయ్య పట్టెం శంకర్, బండారి దేవేందర్, బోయిన వినోద్, క్యాతం సదయ్య, అల్లం శ్రీను, కిరణ్ పటేల్, మల్లారెడ్డి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కష్టాలు తీర్చేది కాంగ్రెస్ పార్టీనే...

● ఎన్నికల ప్రచారంలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ- కాటారం



ప్రజల కష్టాలు తెలుసుకొని తీర్చేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ అధికారంలోకి తిరిగి రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని, జగ్గయ్య పల్లెలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్ లలో శ్రీధర్‌బాబు ప్రసంగించారు. అలాగే చింతకానిలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల కార్డులకు దేవాలయంలో పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. గడిచిన 10 సం వత్సరాల నుండి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన మొదలైందని, లక్షల కోట్ల ప్రజాధనాన్ని కేవలం కమిషన్ల కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. రెండు సార్లు కెసిఆర్‌ని నమ్మి గద్దెనెక్కిస్తే ప్రజా శ్రేయస్సును మరిచి కేవలం కమిషన్లు తెచ్చిపెట్టే పథకాలను అమలులోకి తీసుకొచ్చి వేల కోట్లు వెనకేసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మన నీళ్లు, మన ఇసుక ఇక్కడ నుండి తరలించి మన కష్టాలను మరిచారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ ల బ్యాక్ వాటర్ వల్ల మన ప్రాంత రైతులు గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ముంపునకు గురై అధిక మొత్తంలో నష్టపోతున్నారని అన్నారు. నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం ఇప్పటివరకు అంద లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భూములను త్యాగం చేస్తే నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవడం మర్చిపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబా టులో తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చింతకాని సర్పంచ్ బాబా, మాజీ ఎంపీటీసీ కోసరి భాస్కర్, ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, కో కన్వీనర్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె అమీర్, సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

● మహర్షి విద్యాసంస్థల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి

● మహర్షి కళాశాల ములుగులో ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ- ములుగు





ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మహర్షి విద్యాసంస్థల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి తెలిపారు. మహర్షి విద్యాసంస్థల అధ్యర్యంలో శుక్రవారం ములుగు పట్టణంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్య క్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని ఎంచు కుని ప్రణాళిక ప్రకారం చదివితే సులభంగా విజయం సాధిం చగలరని అన్నారు. ఇష్టంతో చదివితే ఎంత కష్టమైన సబ్జెక్ట్ అయినా సునాయాసంగా అర్థం చేసుకోవచ్చని సూచించారు. ప్రీ బతుకమ్మ కార్యక్రమాన్ని గతంలో నిర్వహించగా వాటి బహుమతులు ప్రథమ, ద్వితీయ, తృతీయ వేదికపై అందించారు. ఈ కార్యక్రమంలో వాక్యాతలుగా ఎం రమణి, సిహెచ్ భవాని వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ సంజయ్ కుమార్, ఎస్ వెంకట్ రెడ్డి, టి సుధాకర్, ఆర్ శాంతకుమార్, ఎస్ కుమార్, ఎన్. సుమన్, కె. నరేష్, బి రాజు, పి. రమ్య, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మొరుమూరు పంచాయతీ సబ్ సెంటర్లలో శుక్రవారం 30 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు అసం క్రమిత, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వ హించారు. వాజేడు వైద్య బృందం ఆధ్వర్యంలో ఆరోగ్యమేలాలో భాగంగా ఫ్రైడే డ్రై, ఇంటింటికీ ఆశా కార్యకర్తలతో నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం వున్నవారు నెలసరి మందులు తీసుకోవాలని, క్యాన్సర్ వంటి మహమ్మారి జబ్బుల నుండి ముందుగా పరీక్షలు చేసుకొని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మహేందర్, గ్యానస, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్, శ్రీనివాసరావు, ఏఎన్ఎం కన్యాకుమారి, రాజేశ్వరి, ఆశా కార్య కర్తలు, అరుణ, ప్రసన్న, కన్నమ్మ,లక్ష్మి, జానకి, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.



ఘన సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

సహకార బ్యాంకు చైర్మన్‌ను మర్యాద పూర్వ కంగా కలిసిన మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మహదేవపూర్‌లో సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డిని తన నివాసంలో శుక్రవారం జిల్లా అండ్ బ్లాక్ మైనార్టీ సెల్ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇర్షాద్,ప్రధాన కార్యదర్శి సలాఉద్దీన్, కార్యదర్శి గాయాజ్ ఖాన్,మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తెష్, మహాదేవపూర్ యూత్ టౌన్ అధ్యక్షులు నయీముద్దీన్, నాయకులు లడ్డు మరియు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-మల్హార్‌రావు

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ నాయకున్ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తామని చెప్పడంపై మోడీకి కృతజ్ఞతలు తెలిపారు .మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి బిసి బిడ్డ పుట్ట మధుకర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 56శాతం ఉన్న బీసీ జనాభాకు రాజకీయపరంగా చట్టసభలో బీసీ రిజర్వేషన్లు లేవని, ఉద్యోగ పరంగా విద్యాపరంగా చాలా వెనుక పడ్డామన్నారు. తెలంగాణ బీసీ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఓటు మనమే సీటు మనదే రాజ్యాధికారం మనదే రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలను అసెంబ్లీకి పంపితే మన వాటా శాతం గురించి కొట్లాడుతారన్నారు. చట్టసభలో రిజర్వేషన్‌పై మాట్లాడతారని చెప్పారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య, మండల బీసీ సంఘం నాయకులు అను పెద్ది రాంబాబు, దెంచినాల తిరుపతి, చల్ల కుమారస్వామి, కోట సురేష్ గౌడ్., కొడాలిబాపు, సమ్మయ్య, మొండయ్య, ఓజాల చంద్రచారి, ఓజల బ్రహ్మచారి, తంగళ్ళపల్లి ప్రకాచారి, రమణచారి, సంపత్, రాజమౌళి, రాజు, శ్రీనివాస్ చారి. కేశవ్. మధులు పాల్గొన్నారు.

కమలాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద కారు బోల్తా..

మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి మృతి..

మరికొంతమందికి తీవ్రగాయాలు.. ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు .



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి శుక్రవారం తెల్లవారుజామున భూపాలపల్లి జిల్లా కమలాపూర్ క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. వివరాల్లోకి వెళితే.. అతని కుమారుడుపెళ్లి సంబంధం కోసం గుంటూరు వెళ్లి తిరిగి వస్తుండగా కమలాపూర్ క్రాస్ రోడ్ వద్ద కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న లక్ష్మారెడ్డితో పాటు మరోమరికొంతమందికి తీవ్రగాయాలు కాగా లక్ష్మారెడ్డి అక్కడికక్కడే చనిపోగా తీవ్రంగా గాయపడిన వారిని భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి చేర్పించారు. ప్రమాద సంఘటనకు భూపాలపల్లి పోలీసులు చేరుకొని గాయపడ్డవారిని అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసుల తెలిపారు.

లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్

మహదేవ్‌పూర్:



బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ రైతు బంధు సమితి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న బండం లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమా దంలో అకాల మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. గురువారం రాత్రి లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ప్రమాద సంఘటనా స్థలాన్ని ఆయన శుక్రవారం శుక్రవారం పరిశీలించారు. అలాగే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలోని లక్ష్మారెడ్డి పార్థివ దేహన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. లక్ష్మారెడ్డిలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం దుంధృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన నాయకుడు లక్ష్మారెడ్డి అని, అలాంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. ఆయన వెంట సతీమణీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, రాష్ట్ర యూత్ నాయకులు జక్కు రాకేష్ బొమ్మపూర్, మహదేవ్‌పూర్ సర్పంచ్‌లు ఒడేటి పద్మ, రవీందర్ శ్రీపతిబాబు మహదేవపూర్ మండలంలోనిఅన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

ప్రజా ఆదరణ ఓర్వలేకనే హత్యాయత్నం

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ-కాటారం

మంథని నియోజకవర్గం గూండాలకు, రౌడీలకు అడ్డగా మారిందని మంథని నియోజకవర్గ బీఎస్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణరెడ్డి అన్నారు. మంథిని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి పాదయాత్రగా చేస్తున్న క్రమంలో తనపై జరిగిన హత్యాయత్నమే ఎందుకు నిదర్శనమన్నారు. తనను ఆశీర్వదించడానికి వచ్చిన జన సంద్రోహాన్ని చూసి ఓర్వలేకనే తనను హతమార్చడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గత కొన్ని రోజుల క్రితం కొండగట్టులో బృందావన్ రీసార్ట్ లో సమావేశం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఈక్రమంలోనే గన్‌మెన్లను తీసివేయించారని ఆరోపించారు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గుండా గిరి, హత్యలు, అక్రమాలు, అరాచకాలు చేస్తున్న నాయకులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి మంథని నియోజకవర్గం నుండి తరిమికొట్టే రోజు త్వరలో ముందున్నాయని విమర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య తదితరులు ఉన్నారు...

పోస్టల్ బ్యాలెట్ అక్రమాలకు చెక్..? శిక్షణ కేంద్రంలో ఓటు వేసేలా ఏర్పాట్లు

రెండో విడత శిక్షణలో ఓటు వినియోగం

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులతోపాటు మరికొందరికి అవకాశం

నవతెలంగాణ-మల్హార్‌రావు



ఎన్నికల వీధుల్లో పాల్గొనే సిబ్బందికి ఇస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓట్ల దుర్వినియోగం అవుతున్నాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘము నూతన విధానానికి శ్రీకారం చుట్టింది.ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఈఎన్నికల్లో వారి ఓటును వారి చేతికి ఇవ్వరు.రెండో విడత శిక్షణ ఇచ్చే పేసిలిటేషన్ కేంద్రములో ఆ ఓటును వినియోగించుకోవాలి. ఈఅసెంబ్లీ ఎన్నికల్లో ఈ విధానం అమల్లోకి తెచ్చింది.గతంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ తీసుకొని కౌంటింగ్ ప్రారంభమయ్యే రోజు ఒక గంట ముందు వరకు కూడా ఓటేసే వారు ఈసారి అవకాశం లేదు.గతంలో పలువురు అభ్యర్థులు సిబ్బంది నుంచి తపాలా బ్యాలెట్ తీసుకొని ఓటేసుకునే వారు.డబ్బులకు పోస్టల్ బ్యాలెట్ అమ్ముకుంటున్నారనే ఆరోపణలు దష్టిలో పెట్టుకొని ఈ విధానానికి ఎన్నికల సంఘము చెక్ పెట్టింది.

మంథని నియోజకవర్గంలో దాదాపు 1400 అధికారులు, సిబ్బంది ప్రత్యక్షంగా ఎన్నికల విధుల్లో పాల్గొంటారు.ఈ సారి డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు,పోలీస్ సిబ్బందితోపాటు మీడియా ప్రతినిధులు కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనున్నారు.పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ నిర్వహణ బాద్యతలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. పోలింగ్ నిర్వహించేందుకు పేసిలిటేషన్ కేంద్రములో ముగ్గురు సిబ్బంది ఉంటారు.ఓటేసేందుకు ప్రత్యేక కంపార్ట్ మేంట్ నియోజకవర్గాల వారిగా బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేస్తారు. పోలింగ్ ప్రక్రియ ముగిశాక ఆయా నియోజకవర్గాలకు ఆ బాక్సును తరలిస్తారు.అభ్యర్థుల ఏజంట్లకు ముందస్తుగా సమాచారం కూడా ఇస్తారు.

ఇలా వినియోగించుకోవాలి...

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ముందుగా మొదటి విడత శిక్షణ సమయంలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుకు పారం 12 అందజేశారు.ఇప్పటికే పీఓలు,ఏపీఓ లకు మొదటి విడత శిక్షణ ముగిసింది.వారి వద్ద నుంచి సుమారుగా వెయ్యి పారాలు తిరిగి స్వీకరించారు.ఈ నెలవు15 వరకు ఈ పారం సమర్పించేందుకు గడు వుంది. మొత్తం పారాలు వచ్చాక వారికి ఓటు హక్కున్న నియోజకవర్గాల ఆర్ఓ లకు పంపిస్తారు.ఆ దరఖాస్తులను పరిశీలించి వివరాలు సక్రమంగా ఉంటే పోస్టల్ బ్యాలెట్ ను వారు విధులు నిర్వహించే నియోజకవర్గాల ఆర్ఓ లకు నేరుగా పంపిస్తారు.జిల్లాతోపాటు ఇతర జిల్లాకు సంబంధించిన సిబ్బంది ఈజిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. పిఓలు, ఎపిఓ లు ఇతర పోలింగ్ సిబ్బంది వీరిలో ఉన్నారు.వీరందరికి రెండో విడత శిక్షణ రోజున అక్కడే ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రములో పోస్టల్ బ్యాలెర్ ఇస్తారు.అక్కడ ఓటు వేసి నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన బాక్సుల్లో పోస్టల్ బ్యాలెట్ వేయాల్సి ఉంటుంది.

ప్యాకేజీ స్టార్ల తో కలనేరవేరేనా..! ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక పై లబ్దిదారుల గుర్రు..



భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఏస్ అభ్యర్థి తెల్లం గెలుపు పై నీలినీడలు

నవతెలంగాణ-వెంకటాపురం

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి భద్రాచలం గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయా లనే ఆశ మాత్రం గులాబీ బాస్‌కు అడియశ గానే మారిపోయింది. భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఏస్ అభ్యర్థుల గెలుపు కోసం 2014 నుంచి ప్రయత్నం చేస్తూనే ఉంది.2014 లో మనే రామకృష్ణను బీ అర్ఎస్ అభ్యర్థి గా బరిలో నిలిపినా ఏమాత్రం ప్రభావం చూపలేక పోయారు.2018 లో వైఎస్ఆర్ పార్టీ నుంచి వచ్చిన డా.తెల్లం వెంకట్రావు ను బరిలోకి నిలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి పొందేం వీరయ్య పై 11 వేల ఓట్ల తేడాతో ఓడి పోయారు.2023 లో తిరిగి తెల్లం వెంకట్రావు కు తిరిగి బీఆర్ఎస్ టిక్కెట్ దక్కించుకున్నారు. అయితే బీఆర్ఎస్ ఆశలకు ఆదిలోనే బాలసాని రూపంలో ఎదురు దెబ్బ తగిలింది. భద్రాచలం నియోజకవర్గ బాధ్యతలు ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని ని తప్పించి తాతా మధుసూదనరావు కు భద్రాచలం నియోజకవర్గ బాధ్యతలు అధిష్టానం అప్పగించింది. అప్పటికే బీఆర్ఎస్ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించడం లేదని గుర్రుగా ఉన్న బాలసాని బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీనితో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది.

ప్యాకేజీ స్టార్లతో గట్టెక్కేనా..?

భద్రాచలం నియోజకవర్గంలో బీసీ నాయకులు గా గట్టి పట్టున్న నాయకులు బాలసాని లక్ష్మినారాయణ కాంగ్రెస్ లో చేరడం తో భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బీటలు వారింది. బాలసాని ది వెంకటాపురం మండలం కావడం ,భద్రాచలం నియో జకవర్గంలో గట్టి పట్టువుంది. దాంతో భారీ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, నాయకులు భారీ స్థాయిలో చేరికాలకు రంగం సిద్ధం అయింది. ఈదశలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఫిరాయించ కుండా వారికి ప్యాకేజ్లు ప్రకటించి నట్లు దానికి తలొగ్గి కొందరు నాయకులు పార్టీ వీడలేదనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ప్యాకేజీ స్టార్ లు ఎన్నికల్లో కల్సినడుస్తారా? అనే అనుమానాలు కొందరు నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

తెల్లం కు గెలుపే లక్ష్యం.. పార్టీలతో పనేంటి..?

బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు కు పార్టీ, నమ్మిన సిద్ధాంతంతో పనిలేదు. తనకు ఎన్నికల్లో సీటే ముఖ్యం.ఆ సీటు కోసం ఏ పార్టీ కైనా జంపు జిలాని అవుతారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.అదే క్రమంలో 2014 లో వైఎస్ ఆర్ పార్టీ నుంచి మహబూబాద్ ఎంపీ గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2018 లో వైఎస్ఆర్ పార్టీ కి గుడ్బై చెప్పి భద్రాచలం ఎమ్మెల్యే గా బీ అర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పొందేం వీరయ్య చేతిలో 11 వేల ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. 2023 లో పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈదశలోనే కాంగ్రెస్, సీపీఐ(ఎం) పార్టీల మధ్య పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి. దాంతో భద్రాచలం సీటు తనకు దక్కే సూచనలు లేవని గ్రహించి వెంటనే బీఆర్ఎస్ పార్టీలో చేరి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జులక్ ఇచ్చారు. భద్రాచలం బీఆర్ఎస్ భద్రాచలం అసెంబ్లీ బరిలో వెంకట్రావు నిలిచారు. ఈజంప్ జిలానిని భద్రాచలం ఓటర్లు ఆదరిస్తారా..వేచిచూద్దాం..?

పభుత్వ పథకాల ఎంపిక తీరుపై గుర్రు

వెంకటాపురం, వాజేడు మండలాల్లో ప్రభుత్వ పథకాలైన దళిత బంధు, బీసీ బంధు లబ్దిదారుల అధికార పార్టీ నాయకులు ఇస్టారాజ్యంవ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దళిత బంధు ఎంపికలో కాంగ్రేస్ పార్టీకే ప్రాతినిధ్యం కల్పించారు.దాంతో మండల అధికార పార్టీ లో నిరసనలు వ్యక్తం అయ్యాయి.ఈ నేపథ్యంలో ఈ వ్యతిరేక తను గుర్తించిన బీఆర్ఎస్ నాయకులు నిలు వరించే దిశగా అధికార పార్టీ సైతం కొందరికి దళిత బంధు ఇస్తానని ఇప్పిస్తానని చేసిన ప్రయత్నం సఫలం అయ్యింది. వెంకటాపురం,వాజేడు మండలాల కు సంబంధించి లబ్దిదారుల ఎంపిక అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో జరిగింది. ఈఎంపిక కోసం అధికార పార్టీ నేతలు సైతం ప్రతిపక్ష పార్టీ కి దీటుగా వసూళ్లకు పాల్పడ్డారని ప్రచారం జరుగుతోంది. బీసీ బంధు సైతం సొమ్ములు చెల్లించిన వారినే ఎంపిక చెందినట్లు ప్రచారం జరుగుతోంది. ఈవసూళ్ల పర్వం సైతం తెల్లం గెలుపు పై ప్రభావం చూపనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

విశ్వరూప సభ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హార్‌రావు



ఎస్సీ రిజర్వేషన్‌కు చట్టభద్ధత కల్పించాలని ఈనెల 11న హైదరాబాద్‌లో ఉపకులాల విశ్వరూప సభను జయప్రదం చేయాలంటూ శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో భూపాలపల్లి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాచర్ల వంశీ కృష్ణ, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేశారపు నరేశ్ ల ఆధ్వర్యంలో విశ్వరూప సభ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరుతూ నవంబర్ 11న హైదరాబాదు నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో మాదిగ ఉపకులాల విశ్వరూప సభను జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మందకృష్ణ మాదిగకు తోడుగా విశ్వరూప మహాసభకు వికలాంగులు వృద్ధులు వితంతువులు, సామూహిక పెన్షన్లు పొందుతున్న ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరా ట సమితి మండల అధ్యక్షుడు కనవేన లక్ష్మన్ తోపాటు ఆయా గ్రామాల వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సూరారం, పెద్దంపేట సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం, పెద్దంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకి తెలీయ చేయునది ఏమనగా నవంబర్ 11 శనివారం(నేడు) సబ్‌స్టేషన్ మేయింటనెన్స్ చేయడం జరుగుతుందని, ఉదయం 9గంటల నుండి ఉదయం 11.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని, కావున, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్తు ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ గ్యారేజీ కుంగడంతో శుక్రవారం రాష్ట్రస్థాయి సీనియర్ జర్నలిస్టులు శుక్రవారం మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించారు. ఈనేపథ్యంలో మేడిగడ్డ కు చేరుకున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మేడిగడ్డ బ్యారేజ్ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించాలనుకున్న వారికి అధికారులు అందుబాటులోకి రాకపోవడంతో అమర్‌హై మేడిగడ్డ అంటూ నినాదాలు చేశారు. అనంతరంఅన్నారం బ్యారేజ్‌ని సందర్శించారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పోలీస్ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పాశం



యాదగిరి, కరుణాకర్, కష్ణారెడ్డి, ప్రవీణ్ తోపాటు సీనియర్ అడ్వకేట్ నిరూప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా బుర్రి శివరాజు నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం బేగ్లూర్ గ్రామానికి చెందిన బుర్రి శివరాజును కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా నియమించారు. ఈసందర్భంగా బుర్రి శివరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబుని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో నన్ను నియమించిన ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు, మంథని శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు ధన్యవాదాలు తెలుపుతున్నాన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీపీ రాణిబాయి రామరావు, సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మైనార్టీ నాయకులకి, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లకు ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్ వకాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, సహకార బ్యాంకు సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముక్తెష్, యూత్ నాయకులు సోహైల్‌ర, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినిలకు చేయూత

నవతెలంగాణ-మంగపేట

చదువులో రాణిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజులను చెల్లించి వారికి చేయుత నందించారు. మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య కళాశాలలో ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకుని ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్కె సనకు రూ.730, ఎండి .రైసా అంజూమ్‌కు రూ.730 పదవ తరగతిలో ప్రతిభ చాటి ప్రస్తుతం కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న కె.రేణు అక్షయ, సిహెచ్.శ్వేతలకు ఒక్కొక్కరికి రూ.510 చొప్పున మొత్తం రూ.2480 పరీక్ష ఫీజులుగా చెల్లించి తన ధాతత్వాని చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఉన్నతంగా చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్‌కుమార్, లక్ష్మణ, పాగి అనిల్ కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఎన్నికల కమిషన్ సూచనలు మేరకు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేవరకు ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ మండలంలోని అన్ని గ్రామాల వివిధ పార్టీల నేతలు, యువకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అకినపల్లి, ఇప్పలపల్లె, పోతుగళ్లు,పెద్దకోమటి పల్లి, బంగ్లాపల్లి, గుడిపాడ్ గ్రామాల్లోని యువత, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడం కోసం ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ముదిరాజ్‌లకు అత్యధిక సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ

జిల్లా ఇన్‌ఛార్జ్ విరబోయిన రాజేందర్

నవతెలంగాణ-ములుగు



ముదిరజులకు అత్యధిక సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఎస్పీ అని, బీఎస్పి రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లు కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఎస్పి జిల్లా ఇన్‌ఛార్జ్ విరబోయిన రాజేందర్ ముదిరాజ్ అన్నారు. జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ముదిరాజ్ సోదరులారా ఒక్కసారి ఆలోచించాలని మనమెంతో మనకు అంత రాజ్యాంగ వాటా ఇవ్వడం కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అత్యున్నత పదవికి రాజీనామా చేశాడని అన్నారు.

బహుజన బిడ్డలకోసం బహుజన సమాజ్ పార్టీలో చేరిన విషయం గుర్తు చేశారు. ఈ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ బీసీ జనాభాలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లకు ఒక్క సీటు ఇవ్వకపోగా ములుగు ముదిరాజ్ లను ఆత్మీయ కలయిక పేరిట పైసలు ఇస్తూ విందు వినోదాలకు గురిచేస్తూ మభ్యపడుతున్నారని ఆరోపించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఒక్కటే ముదిరాజు లకు ఇదివరకే 8 సీట్లు ఇవ్వగా ఈరోజు నీలం మధు ని గతంలో బీఆర్ఎస్ టికెట్ ఇస్తామని మభ్యపెట్టి అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ లో చేరగా అక్కడ కూడా మొండి చేయి చూపించారని, గమనించిన నీలం మదు ముదిరాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఆశ్రయించగా పటాన్‌చెరువు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చినందుకు వీరబోయిన రాజేందర్ ముదిరాజు ధన్యవాదాలు తెలిపారు. భూక్య జంపన్నని మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి పసులది ముఖేష్, మహిళ కన్వీనర్ గుంటపుడి తిరుమల, జిల్లా ఉపధ్యక్షులు అన్నం మోహన్, అసెంబ్లీ అధ్యక్షులు ఏంపెల్లి వీరస్వామి,అసెంబ్లీ కోశాధికారి డొంక్క చిన్ని,గోవిందరావు పేట మండల అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్, ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు ఏంపెళ్ళి రాజు, మంగపేట మండల అధ్యక్షులు ఉర్లగొండ మురళి గౌడ్,ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహ రావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ఇన్‌చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ

నవతెలంగాణ-ములుగు

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జిగుగ్గిళ్ల పీరయ్య మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం అత్యవసర సమావేశం ఎమ్మార్పీఎస్ ములుగు పట్టణ అధ్యక్షులు మరాటి రవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జ్ గుగ్గిళ్ళ పీరయ్య హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 29 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అందులో భాగంగానే ఈశీతాకాల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో హైదరాబాద్ నగరంలో మాదిగల విశ్వరూప మహాసభను కష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నట్లు కావున ప్రతి మాదిగ పల్లె నుండి ప్రతి కుటుంబం ఇంటికి తాళం వేసి కుటుంబం మొత్తం ఈసభకు లక్షలాదిగా తరలివచ్చి విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ కార్యదర్శి చుంచు రవి, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కో ఇన్‌ఛార్జ్ ఏకు శంకర్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు జన్ను రవి మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జ్ చంద్రమౌళి చారి ఎంజె ఎఫ్, జిల్లా అధ్యక్షులు ముతేష్, వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడారి సాంబయ్య, మాదిగ మహిళా సంఘం జిల్లా నాయకురాలు బట్టు మమత తదితరులు పాల్గొన్నారు.



రైతు చావుకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

పందుల కోసం విద్యుత్ వైర్లు అమర్చి ఒకరి చావుకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ వేణు చందర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వారం రోజుల క్రితం మండలంలోని గుంటూర్‌పల్లి గ్రామానికి చెందిన కొంక శ్రీనివాస్ రావు, తన జామాయిల్ తోటకు నీళ్ళు పెట్టి వస్తానని వెళ్ళి తిరిగి రానందున తన కుటుంబ సభ్యులు పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఈనెల 6న గుంటూర్‌పల్లి గ్రామ శివారులోని మన్నెం సీతయ్య పత్తి చేను వద్ద కొంక శ్రీనివాస్‌రావు మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో పడి ఉండగా శవ పంచనామా నిర్వహించారు. దర్యాప్తు లో భాగంగా రైతు కోటపాటి సాంబశివ రావు విచారించగా తన వరి పొలంకు అడవి పందుల నుండి రక్షణకు ఏర్పాటు చేసిన బైండింగ్ వైర్‌లకు అటు వైపు వెళ్ళిన శ్రీనివాస రావు తగిలి మృతి చెందాడు. కోటపాటి సాంబశివ రావు కేసు అవుతు ందనే భయంతో శ్రీనివాస్ మృతదేహాన్ని మన్నెం సీతయ్య పత్తి చేనులో పడేసి వెళ్లిపోయాడు. చేసిన నేరం నేరస్థుడు ఒప్పకోగా అతడి పొలంలో దాచిన బైండింగ్ వైర్, సర్వీసు వైర్ మృతుడికి సంబ ంధించిన బకెట్, చెప్పులు స్వాధీనం చేసుకుని సాంబశివరావుకిను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ వేణు చందర్ తెలిపారు. వారి వెంట ఎస్సై జె.రమేష్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్ రంజిత్‌లు ఉన్నారు.

విద్యుత్తు వైర్లు అమరిస్తే చర్యలు : సీఐ వేణు చందర్



ఇటీవల మండల పరిధిలోని కొంత మంది రైతులు తమ పొలాల చుట్టూ అడవి పందుల నుండి రక్షణ కొరకు బైండింగ్ వైరు పెట్టి కరెంట్ సప్లయ్ ఇస్తున్నట్టు పోలీస్ వారి దష్టికి వచ్చిందని తెలిపారు. పోలీసు వారు అటువంటివారిని గుర్తించే పనిలో ఉన్నారు. ఇటువంటి చర్యల వలన మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది కనుక వాటిని వెంటనే తొలగించకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై జె.రమేష్‌లు హెచ్చరించారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం బిజెపి ద్వారానే సాధ్యమని మంథని బిజెపి అభ్యర్థి చంద్రపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల పరిధిలోని గాదంపల్లి గ్రామానికి చెందిన నల్లాల రాజబాపు, రాగం సూర్య కిరణ్ ల ఆధ్వర్యంలో 30 మంది బిజెపి అభ్యర్థి చంద్రపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపి లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాషాయం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్,, ప్రధాన కార్యదర్శి గీట్ల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు చొప్పరి రాజు, ఊట్నూరి శ్రావణ్, నిషాన్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం:

మండలంలోని దేవరంపల్లి, దంతులపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 50 మంది బిజెపి మంథని నియోజకవర్గ అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పర్తి రెడ్డి హనుమయ్య, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, సర్పంచ్ దోమ రాహుల్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు జిల్లాల శ్రీశైలం, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com

మున్నూరుకాపులను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ధన్నసరి మున్నూరు కాపు సంక్షేమ సంఘం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం శుక్రవారం కుల సంఘ అధ్యక్షులు దల్వాయి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. కుల సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ ఐక్యమత్యమే మహబలంగా ముందుకు పోవాలని, ఏలాంటి మనస్పర్ధలకు తావు లేకుండా సంఘాన్ని అభివృద్ధి పరచుకోవాలని సంఘం స్థాపించిందని, మున్నూరు కాపుకుల సంక్షేమం కోసమేనని ఏ ఒక్కరి స్వలాభం కోసం కాదని, సంఘాన్ని అందరం కలిసికట్టుగా సమిష్టిగా ముందుకు తీసుకెళ్లామని, భవిష్యత్తులో కూడా సంఘ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని అందరి కోసం మనం మన కోసం అందరూ అనే రీతిలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ ఉపాధ్యక్షులు పింగిలి ప్రసాద్, సంఘ ప్రధాన కార్యదర్శి పింగిలి రవీందర్, మున్నూరు కుల సంఘ ట్రెజరర్ పింగిలి రాజేంద్రప్రసాద్, కాపు సంక్షేమ సంఘం సొసైటీ అధ్యక్షులు ధల్వాయి సందీప్, సొసైటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల యాకయ్య, సొసైటీ ట్రెజరర్ మిరియాల సురేష్, కుల సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు హరిపిరాల విద్యార్థులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని హరిపిరాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవిలు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో కేంద్ర ఇందన వనరులు శాఖ (ఎన్టిపిసి) ఆధ్వర్యంలో 'వీ ఆర్ ప్రూ- ప్లానెట్ పీపుల్', 'లైఫ్ -లైఫ్ స్టైల్ ఆఫ్ ఎన్విరాన్మెంట్' అనే అంశాలపై నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రూప్- ఏ నుండి ఓ.మౌశిక్ (ఏడవ తరగతి), తోట మహేష్ (ఏడవ తరగతి), గ్రూప్-బి నుండి తలారి మణికాంత్ (పదవ తరగతి), కుమ్మరి రాజు (పదవ తరగతి) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 16న హైదరాబాద్‌లో నిర్వహిచే రాష్ట్రస్థాయి చిత్రలేఖపోటిలో పాల్గొంటారని తెలిపారు. సుమారు 15 వేల పెయింటింగ్స్‌లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థుల పెయింటింగ్స్ ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవిని, ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు అభినందంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రవి, సుధాకరాచారి, మధుకర్ రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, చంద్ర ప్రకాష్, విజయలక్ష్మి, శ్రీనివాసులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం లాంటిది

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని కేసముద్రం విలేజ్‌లో శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో విద్యార్థులకు శుక్రవారం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతీ పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన ఒక ఆయుధం అన్నారు. ఓటు ప్రాముఖ్యత,ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాఠశాలలో ఇలాంటి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులే రాజకీయ నాయకులుగా నామినేషన్లు మొదలు, ప్రచారం, ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన అద్యాంతం వాస్తవ ఎన్నికలను తలపించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన : ఎంపీడీవో

నవతెలంగాణ-చిన్నగూడూరు



అత్యంత ప్రాధాన్యత గల ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకొనేలా మెరుగైన సమాజం కోసం యువత కృషి చేయాలని ఎంపీడీవో శ్యామ్ సుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు వేయడం నా బాధ్యత అనే అంశంపై వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువతా తమ తల్లిదండ్రులకు, ప్రజలందరికీ కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా వారిని చైతన్యవంతం చేసిపోలింగ్ శాతాన్ని పెంచే విధంగా తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాకయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆయా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఉపాధి హామీ పనులు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీవో మాధవి పరిశీలించారు. ప్రతీ ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాలలో అవసరం మేరకు అభివృద్ధి పనులు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ నాగేష్, కూలీలు పాల్గొన్నారు.



కొనేవారే బలి... విక్రయించే వారిపై చర్యలేవి..?

- మద్యం విక్రయించే వారికి చుట్టాలుగా ఎక్సైజ్ చట్టాలు
- అక్రమ మద్యం అమ్మకాలను పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు

ఎక్సైజ్ చట్టాలు.. మద్యం విక్రయించే వారికి చుట్టాలుగా మారాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్న అధికారులు... అదే నిబంధనలను పాతరేసి అధికంగా మద్యం విక్రయిస్తున్న మద్యం దుకాణదారులపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మద్యం సేవించే వ్యక్తులు మద్యం కొనుగోలు చేస్తే రసీదు ఇవ్వాలి. నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు పైబడిన వారికే అమ్మకాలు జరపాలి. మహిళలకు అమ్మకూడదు. ఒక వ్యక్తి ఎన్ని బాటిళ్లు కొనాలి..? వారికి ఎన్ని ఇవ్వాలి..? అనే నిబంధన ఉన్నప్పటికీ అలాంటి నిబంధనలు మద్యం షాపు యజమానులు తుంగలో తొక్కారు. ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం నిబంధనలను అమలు పరచడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వారం రోజుల క్రితం తొర్రూరులో ఒక వ్యక్తి మద్యం కొనుగోలు చేసి వెళుతుండగా స్థానిక పోలీసులు పట్టుకున్నారు. మద్యం బాటిల్లను సీజ్ చేశారు. వాటి విలువ 7 లక్షల పైనే ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఒకే వ్యక్తి కాటన్ల కొద్ది మద్యం కొనుగోలు చేయడానికి ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఆస్కారమే లేనప్పటికీ వైన్స్ అమ్మకం దారులు ఒకే వ్యక్తికి అంత మద్యం ఎలా ఇచ్చారు...? అలాంటి వారికి నిబంధనలు లేవా..? కొనేవారు మాత్రమే బలి కావాలా..? అమ్మే వారిపై చర్యలు ఏవి..? అనే చర్చ మండల ప్రజల్లో ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరుపై జోరుగా వినిపిస్తున్నాయి. కొనేవారు బలి కావాలి..? అమ్మే వారిపై చర్యలేవి..? అని ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లైసెన్సు జారీ చేసిన సమయంలో హెచ్చరికలు జారీ చేస్తున్న అమల్లో మాత్రం తేడా చూపిస్తున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల మూలంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల మద్యం అమ్మకాలను ఎక్సైజ్ శాఖ నిషేధించింది. అయినప్పటికీ ఒక్కొక్క వ్యక్తి కాటన్ల కొద్ది మద్యం తీసుకు వెళ్లడానికి వైన్స్ అమ్మకందారులు ఏ విధంగా అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం ఎన్నికల సమయం ఒకటి బందీగా నిబంధనలు అమలుపరిచే ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక వైపే చర్యలు తీసుకోవడం.. మరోవైపు చర్యలు చేపట్టకపోవడం స్థానిక ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొదట అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి. అక్కడే నిబంధనలు పాటిస్తే కొనేవారు ఎలాగైనా పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేయరు. వైన్స్‌లో ఉల్లంఘన జరుగుతుంటే కొనుగోలుదారులపై చట్టాలు అమలు చేయడం ఏమిటనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతుంది. కాటన్ల కొద్ది మద్యం ఎక్కడ అయితే కొనుగోలు చేశారో ఆ వైన్స్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నారు. విచ్చలవిడిగా అమ్ముతున్న బెల్ట్ షాపులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ఫైల్ ఫోటో

పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల స్వరూపం

- మూడు జిల్లాల్లో ఆరు మండలాలు, 178 గ్రామాలు
- 294 పోలింగ్ స్టేషన్లు, మొత్తం ఓటర్లు 2 లక్షల 43 వేల 730
- పురుషులు 1 లక్ష 22 వేల40 మంది కాగా, లక్ష 21 వేల 682 మంది మహిళలు



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి (100) నియోజకవర్గం ఆరుమండలాలకు, మూడు జిల్లాలకు విస్తరించి ఉంది. నియోజకవర్గంలో పాలకుర్తి, తొర్రూరు, దేవరుప్పుల, కొడకండ్ల, పెద్దవంగర, రాయపర్తి మండలాలు ఉన్నాయి. నియోజకవర్గం 101 గ్రామాలకు విస్తరించి ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 77 తండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు. దీనితో 178 గ్రామపంచాయతీలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థానం 100గా ఉంది. నియోజకవర్గంలో అధికారులు తెలిపిన నూతన ఓటరు జాబితా ప్రకారం 2 లక్షల43వేల 730 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1లక్షా 22 వేల 40 మంది పురుషులు, లక్ష 21 వేల 682 మంది మహిళలు ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు గాను నియోజకవర్గ వ్యాప్తంగా 294 పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. దీనిలో మొదటి పోలింగ్ స్టేషన్ పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో మొదలు కాగా చివరి పోలింగ్ స్టేషన్ 294 నెంబరు తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో ఉంది.

వయస్సుల వారీగా ఓటర్లను పరిశీలిస్తే...

యువ ఓటర్ల విషయానికి వస్తే 18 నుండి 19 ఏళ్ల యువత 7 వేల 775 మంది ఉండగా, 20 నుంచి 29 సంవత్సరాల యువతి యువకులు 48 వేల 238మంది ఉన్నారు. అలాగే 30 నుండి 39 ఏళ్ల వయస్సు గల ఓటర్లు 55 వేల 395 మంది ఉన్నారు. 40 నుంచి 49 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు 50వేల 326 మంది ఉన్నారు. 50 నుంచి 59 మధ్య వయస్సు గల వారు 37 వేల 61 మంది, 60 నుంచి 69 మధ్య వయస్సు గలవారు 25 వేల 36 మంది, 79 ఏండ్ల వయస్సు గల ఓటర్లు 14వేల 809 మంది, 80 నుంచి 89 మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 4వేల 265 మంది, 90 నుంచి 99 మధ్య వయస్సు గల ఓటర్లు 746 మంది ఉండగా, ఏండ్లు దాటిన ఓటర్లు 79 మంది ఉన్నారు.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు...

పాలకుర్తి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో తొర్రూరు మండలం, తొర్రూరు మున్సిపాలిటీతో కలిపి 64 వేల 109 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 31 వేల ఎనిమిది వందల పదకొండు మంది పురుషులు ఉండగా, 32వేల 252 మంది మహిళలు ఉన్నారు. ఈ మండలంలో 74 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. తర్వాత స్థానంలో పాలకుర్తి మండలం ఉంది. ఈ మండలంలో 49 వేల 428 మంది ఓటర్లు ఉండగా వీరిలో 24వేల 813 మంది పురుషులు ఉండగా, 24వేల 615 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ మండలంలో 60 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి. మూడో స్థానంలో రాయపర్తి మండలం ఉంది. ఈ మండలంలో 43 వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది మంది ఓటర్లు ఉండగా వీరిలో 21 వేల 952 మంది పురుషులు, 21 వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ మండలంలో 52 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. నాలుగవ స్థానంలో దేవరుప్పుల మండలం ఉంది. ఈ మండలంలో 35 వేల 20 మంది ఓటర్లు ఉండగా వీరిలో 17 వేల 740 మంది పురుషులు ఉండగా 17 వేల 280 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ మండలంలో 41 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఐదవ స్థానంలో కొడకండ్ల మండలం ఉండగా ఈ మండలంలో మొత్తం 27 వేల 76 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 13వేల 609 పురుషులు ఉండగా, 13 వేల 465 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ మండలంలో 36 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఇక నూతనంగా ఏర్పడిన మండలం పెద్దవంగర. ఈ మండలంలో 24 వేల 269 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 12, 115 మంది పురుషులు ఉండగా 12 వేల 154 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ మండలంలో 31 పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. వీరంతా రేపు జరగబోయే సాధారణ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

నియోజకవర్గ నైసర్గిక స్వరూపం...

పాలకుర్తి 100 నియోజకవర్గంలోని తొర్రూరు మండలం భౌగోళికంగా 177. 77 చదరపు కిలోమీటర్లకు విస్తరించి ఉంది. పెద్దవంగర మండలం 105.09 చదరపు కిలోమీటర్లు, రాయపర్తి మండలం 212. 45 చదరపు కిలోమీటర్లు, పాలకుర్తి మండలం 255.94 చదరపు కిలోమీటర్ల, కొడకండ్ల మండలం 117.02 చదరపు కిలోమీటర్లు, దేవరుప్పుల మండలం 224.35 చదరపు కిలోమీటర్లు ఉంది. మొత్తంగా పాలకుర్తి నియోజకవర్గం 1092.63 చదరపు కిలోమీటర్లకు విస్తరించి ఉంది.

ఎన్నికల పరిశీలకులకు స్వాగతం

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నికల పోలీస్ పరిశీలకులు అకాష్ తోమర్‌ను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగి జీ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాకు చేరుకున్న ఎన్నికల పోలీస్ పరిశీలకులు అకాష్ తోమర్ (ఐపిఎస్) శుక్రవార స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల, భద్రతా పరంగా తీసుకుంటున్న అంశాలను వివరించారు.

20 లీటర్ల నాటు సారాయి పట్టివేత - వాహనం సీజ్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని ఎల్బికుంట తండాలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 20 లీటర్ల నాటు సారాయి, క్వింటాన్ నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నట్లు వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపారు. అదే తండాకు చెందిన బోడ సురేష్, బోడ నరేష్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో ఎస్సై హనుమంతరావు, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుళ్ల సుధాకర్, యుగంధర్, వెంకన్న, నరేష్ పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

- జనగామ జిల్లాలో 99 మంది నామినేషన్లు
- జనగామ-32, పాలకుర్తి-39, స్టేషన్‌ఘన్పూర్-28

నవతెలంగాణ-జనగామ

2023 అసెంబ్లీ ఎన్నికలకు గాను నామినేషన్ల పర్వం ముగిసింది. శుక్రవారం నాటికి జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 99 మంది అభ్యర్థులు 159 నామినేషన్ సెట్‌లను దాఖలు చేశారు. ఈనెల 3న ప్రారంభమై 10వ తేదీన ముగిసింది.మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు జనగామ నియోజకవర్గంలో 32 మంది అభ్యర్థులు 57 నామినేషన్ సెట్లుదాఖలు చేశారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్లను వేశారు.అలాగే పాలకుర్తి నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులు 58 నామినేషన్లసెట్‌లనుదాఖలు చేశారు.దీంతో శుక్రవారం సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్ల పర్వం ముగిసింది. మూడు నియోజకవర్గాలలో చివరి రోజైన శుక్రవారం ఎక్కువ మొత్తంలో జనగామలో 35 స్టేషన్‌ఘన్పూర్‌లో 25 పాలకుర్తిలో 43సెట్లు నామినేషన్లు దాఖలుచేశారు.చివరి రోజున మాత్రమే పెద్ద మొత్తంలో నామినేషన్లు దాఖలు అయ్యాయి.

డోర్నకల్ అసెంబ్లీకి 19 నామినేషన్లు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి ఇప్పటివరకు 19 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్వో నరసింహారావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 6 నుండి 10వ వరకు జరిగిన నామినేషన్ ప్రక్రియలో భాగంగా సుమారు 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందించినట్లు పేర్కొన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా భూపాల్ నాయక్ రెండు నామినేషన్లు, మరో ఇద్దరు ఇండిపెండెంట్‌లు భూక్య బాలాజీ, మాలోత్ నెహ్రూ నాయక్ ఇండిపెండెంట్‌గా 2 నామినేషన్లు, నరేష్‌లు ఒక్కొక్కటి చొప్పున వేశారు. టిజెపి పార్టీ తరపున వాంకుడోత్ రవికుమార్ ఒక నామినేషన్ వేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా రెడ్యానాయక్ నాలుగు నామినేషన్లు వేశారు. బిజెపి తరపున భూక్యా సంగీత 3 నామినేషన్లు, గుగులోతు పార్వతి బిఎస్పీ తరఫున నాలుగు నామినేషన్లను దాఖలు చేశారు. మరి కొంతమంది ఇండిపెండెంట్, ఇతర పార్టీలో నుండి నామినేషన్ వేసినట్లు పేర్కొన్నారు. ఇనామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులతో పాటు ఎన్నికల సహాయ అధికారులు తహసిల్దార్ సైదులు పాల్గొన్నారు.

ఓటును స్వేచ్ఛగా వేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఓటును స్వేచ్ఛగా వేసుకోవాలని ఊరూర కళాకారుల అవగాహన ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. మండలంలోని నెల్లుట్ల గ్రామ అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో జిల్లా కలెక్టర్ సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ బీఎల్‌వో పర్యవేక్షణలో వందశాతం ఓటు నమోదు, వినియోగం, అమ్మలాంటి ఓటును మద్యానికి, డబ్బులకు ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛమైన ఓటును స్వేచ్ఛగా వేసుకోవాలని సారథి కళాకారులు మాటలు, పాటలతో ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, బానోత్ గణేష్, గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కేమిడి కనకరాజు, కారుపోతుల సోమయ్య, బీజ్జూరి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న రంజాన్ బీ పాల్గొన్నారు.

దోపిడీ పార్టీలను ఓడించండి

- సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ రాజా

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న దోపిడీ పార్టీలను ఓడించి ప్రజా సమస్యల కోసం పోరాడే సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మామిండ్ల రమేష్ రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆపార్టీ నుండి రమేష్ రాజా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రమేష్ రాజా మాట్లాడుతూ పాలకుర్తి సమగ్రాభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 70 ఏళ్ల ఏలుబడిలో పాలకుర్తి ప్రజానీకం ఆధిపత్య శక్తుల చేతిలో నలిగిపోయారన్నారు. అణగారిన ప్రజలు దోపిడికి గురయ్యారని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గత 25 ఏళ్లుగా వామపక్ష ఉద్యమంలో కొనసాగుతున్నానని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పాలకులను నిలదీస్తూ ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేశామని తెలిపారు.ప్రజల కోసం అనునిత్యం పోరాడుతున్న సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతారని, నీతినిజాయితీతో ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను రాజకీయంగా సమాధి చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, రజిత, శివ తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిన వారిని శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కండువా కప్పి ఆహ్వానించారు. రాజుల కొత్తపల్లి గ్రామ ఎంపిటిసి గోవర్ధన్ ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేగల వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకట నరసింహులు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఈ గ్రామానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఆ పార్టీలో విసుగు వచ్చి కార్యకర్తలు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో మాగ్రామ శాఖ ఆధ్వర్యంలో సుమారు 70 మంది చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుభాన్ మాజీ వైస్ ఎంపీపీ రామచంద్రారెడ్డి, కొండ నారాయణరెడ్డి, గ్రామ మహిళ అధ్యక్షురాలు ధనమ్మ, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన, అధ్యాపకులు షేక్ సమీనా, పెరుగు అనితలకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బదిలీపై వెళ్లిన వారిని శాలువాలు కప్పి మెమొంటోలను అందజేసి. వారి సేవలను కొనియాడారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని, ఉద్యోగిగా తమ విధులను చిత్త శుద్ధితో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అధ్యాపకులు ఎక్కడ పని చేసినా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తే విద్యార్థులు తమ గుండెల్లో నిలిచి పోతారన్నారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించడంలో వారి కృషి వెలకట్టలేనిదన్నారు. బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పిల్లల భవిష్యత్తు కోసమే కృషి చేశారని, కష్టపడి చదివి ఉన్నత స్థితిలో ఉండాలన్నదే ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్‌లు,అధ్యాపకులు ప్రకాష్‌బాబు,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, మహేందర్, సుధాకర్, బాబు,యాకన్న,సతీష్, సుభాష్, స్పందన, అధ్యాపకేతర బృందం సైదా, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పథకాలే గెలుపుకు బాటలు వేస్తాయి

- ఎమ్మెల్యే బానోతు హరిప్రియ

నవతెలంగాణ-గార్ల



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ గెలుపునకు బాటలు వేస్తాయని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరి ప్రియా అన్నారు. మండల పరిధిలోని సత్యనారాయణపురం, ముల్కనూరు, చిన్న కిష్టాపురం, పెద్ద కిష్టాపురం, సీతంపేట తదితర పంచాయతీలలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ గత 60 సంవత్సరాల పాలనకంటే 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి వందేళ్ళ అభివృద్ధితో సమానమని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కొంతమందిఅవకాశవాదులు పార్టీలు మారినప్పటికీ బిఆర్ఎస్ గెలుపును రాష్ట్రంలో, ఇల్లందు నియోజకవర్గంలో ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 24 గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరో 50 సంవత్సరాల పాటు అభివృద్ధి వెనక్కి పోతుందన్న విషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో డప్పు వాయిద్యాలతో విస్తృత ప్రచారం నిర్వహించగా అన్ని వర్గాల ప్రజలు ఎమ్మెల్యే హరిప్రియాకు ఘనంగా స్వాగతం పలుకుతూ అక్కున చేర్చుకొని ఆప్యాయత చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, సర్పంచ్ లు రత్నావత్ శంకర్, సక్రు, ఎంపీటీసీలు అశోత్ పరేంగన్, శీలం శెట్టి రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,కో అప్షన్ సభ్యులు ఖదీర్,నాయకులు పానుగంటి రాధాకృష్ణ,బి.మురళీ,మీగడ శ్రీనివాస్,ప్రసాద్, జి.అశోక్, సాయి,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఓటర్ గుర్తింపు కార్డులను నేరుగా ఇంటికి అందజేస్తున్నాం

- ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో నెల రోజుల్లోనే ఎపిక్ కార్డు లను జారీ చేయుటకు చర్యలు తీసుకోగా 53 వేల కార్డులను పోస్టల్ శాఖ ద్వారా నేరుగా ఇంటికే పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వివరించారు.నవంబర్ మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల పర్వం నిర్విఘ్నంగా కొనసాగినట్లు తెలియజేశారు.15వ తేదీన పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. ఓటర్లు తమకు ఓటర్ గుర్తింపు కార్డు లేకపోయినా ఓటు హక్కు కలిగి ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన 16ఆధారాలలో ఏ ఒక్కటి అయిన వెంట తెచ్చుకుని ఓటుహక్కు వినియోగించుకోవచ్చునన్నారు. 11 నుండి ఓటర్ స్లిప్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నందున 14 నుండి ఇంటింటికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికలలో పార్టీ ప్రతినిధులు సహకరించాలని అనుమతి లేనిదే కరపత్రాలు ముద్రించరాదని విజ్ఞప్తి చేశారు. కరపత్రాలకు ఆన్లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సువిధ యాప్ ద్వారా ప్రచార రథాలకు అనుమతులు తీసుకుంటున్నారని గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేయడం సబబు కాదని గడువు ముగిసే ఒకరోజు ముందుగానే ప్రచార రథాలు కొనసాగింపుకు అనుమతికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. నవంబర్ 30వ తేదీ పోలింగ్ ఉన్నందున గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను ముందుగానే గుర్తించి తమకు పేర్లను అందజేయాలని కోరారు. అలాగే కౌంటింగ్‌లో కూడా ఏజెంట్ల పేర్లను ముందుగానే ఇవ్వాలన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై పార్టీ ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని ఏబిసిడి అని గుర్తింపు ఇవ్వడం జరిగిందని స్టిక్కర్ ఉన్న ఈవీఎంలు ఎన్నికలకు ఉపయోగించుకోవడం జరుగుతుందని సిడి ఈవీఎంలు ట్రైనింగ్ అవేర్నెస్ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దళితులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-తొర్రూరు


పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ సభలో దళిత యువకుడ్ని కాలితో తన్నిన పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పిటిసి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్యలతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ సభలో రేవంత్ రెడ్డి అహంకారంతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ సభలో దళిత యువకుడ్ని కాలితో తన్ని అవమానించినందుకు బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో దళితులకు ప్రాధాన్యత కరువైందన్నారు. నీతి, నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తున్న ఎర్రబెల్లి పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితుల పట్ల దురుసుగా ప్రవర్తించిన రేవంత్ రెడ్డిపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పకుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని గ్రామాలలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తొర్రూరు మాజీ సర్పంచ్ ధారావత్ రాజేష్ నాయక్,భోజ్యా తండా సర్పంచ్ కాలు నాయక్, నాయకులు జనార్ధన్ రాజు, జాటోత్ టిక్కు నాయక్, బీక్కు నాయక్, రాయిశెట్టి వెంకన్న, తూర్పాటి రవి, స్వామి నాయక్, జాటోత్ సురేష్, కేశవ్, వినయ్ కుమార్, వేల్పుల వెంకన్న, అశోక్, శోభన్, యాకయ్య తుకారాం, బాబురావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా కట్టయ్య యాదవ్

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రానికి చెందిన ఇనుగుర్తి మండల, తెలంగాణ ఉద్యమకారుడు చిన్నాల కట్టయ్య యాదవ్‌ను మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ మహబూబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కట్టయ్యయాదవ్ మాట్లాడుతూ అహంకారానికి ఆత్మాభిమానానికి మధ్య జరిగే ధర్మ యుద్ధంలో అవినీతితో కుళ్లిపోయిన ఈ రాజకీయ వ్యవస్థను మర్చాల్సిన బాధ్యత కార్యకర్తల భుజాలపై ఉందని, అందరినీ కలుపుకొని డాక్టర్ మురళి నాయక్ గెలుపు కోసం కంకణ బద్ధులమవుదామని అన్నారు. తన నియమాకానికి సహకరించిన పీసీసీ సభ్యులు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైర అశోక్, గ్రామ ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి,సీనియర్ నాయకులు గుజ్జునూరు బాబురావు, కొట్టంమహేందర్,గంజి శ్రీనివాస్‌రెడ్డి,ఓర్రే కవిత, కొణతం రాములు, మలిశెట్టి శ్యామ్, మామిడి జనార్ధన్, దేవులపల్లి వెంకన్న, సూర్య నాయక్, గట్టిగోర్ల వెంకన్న, నాగేల్లి వెంకన్న, చిన్నాల వెంకన్న, మండల, గ్రామ, యూత్ నాయకులు, అన్ని సామాజిక కుల సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.



ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-గూడూరు

బదిలీపై వెళ్లిన అయోధ్య పురం జెడ్పిటిఎస్ పాఠశాల ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు కున్సోత్ హనుమంతరావు, ఇస్లవత్ చంద, ఆకారపు రమేష్, అంగోత్ ధర్మ బుక్యా బాలు, డాక్టర్ పులుసం సాంబయ్య, ఏనుగు నారాయణ, లావుడ్య భద్ర సింగ్‌లకు ప్రస్తుత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే. రవికుమార్, మిగతా ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడూరు మండల్ నోడల్ ఆఫీసర్ చీర బిక్షపతి, యస్‌యంసి చైర్మన్ బ సికాల సింధు,ఉపాధ్యాయులు చంద్రమౌళి,జగదీశ్వర్,దనుసరి రమేష్, యాప వెంకటయ్య, చిరంజీవ రెడ్డి, లక్ష్మపతి,శ్రీనివాస్, జ్యోతి రాణి, కల్యాణి, షాహిద్ అలి, నవీన్, రఘువీర్, రాంబాబు,గుమ్మడి వెంకేశ్వర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు వాడుతున్న రోగులకు పోష్టిక ఆహార పదార్థాలను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష పంపిణీ చేశారు. క్షయ విభాగ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గుండాల మురళీధర్, సేవా తరుణి సంస్థ అధ్యక్షులు శైలజ ఆధ్వర్యంలో చెన్నూరి చాందిని-దిలీప్ కుమార్, గడ్డం సురేష్, రశ్మితల వివాహ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో చికిత్స పొందుతున్న వారు 86 మంది ఉన్నారని, వ్యాధిగ్రస్తులు మందులతో పాటు ప్రతిరోజు సరైన పోషక ఆహారం తీసుకోవాలని, పోషకాహారం ఇచ్చే దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ విభాగ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గుండాల మురళీధర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీరాంజని, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీరజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జ్వలిత, డాక్టర్ మానస, సిహెచ్ఓ విజయ్ కుమార్, సూపర్వైజర్ కమల, ఎస్టిఎల్ సందీప్, బిటీబి సూ పర్వైజర్ ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ...

తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కంటి పరీక్ష కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ పరీక్షా కేంద్రాలను జిల్లాలో నమోదు చేసుకొని అర్హతకల నిపుణులతో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు ఎవరు కూడ ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహించకూడదని, తనిఖీల్లో అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ అంబరీష హెచ్చరించారు.

కొత్తపేటలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ నాయకపు కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, బొమ్మకంటి రాంబాబు, కొప్పుల పద్మ, లక్ష్మయ్య చల్లాసురేష్, జంపాల కుమార్, పసుపులేటి సతీష్, చాట్ల సంపత్, వెంక టేశ్వర్లు, బోడ సాయి, గుండమల్ల నాగేంద్రు, నాగేషు, మాదారపు వీరేందర్, మాచర్ల వెంకన్న, దోసపాటి వీరన్న, శ్రావణ్ పాల్గొన్నారు.

విశ్వరూప సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-లింగాలఘనపురం

నేడు హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన విశ్వరూప సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విశ్వరూప సభ కరపత్రాలను, వాల్ పోస్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం చివరి దశకు చేరుకుందని, మాదిగలు ఏకమై విశ్వరూపం చూపించాలని కోరారు.ఈకార్యక్రమంలో యాకయ్య, శ్రీనివాస్, కరుణాకర్, భిక్షపతి పాల్గొన్నారు.

మోతుకూరి దేవేందర్ రావు 50వ జయంతి

నవతెలంగాణ-గూడూరు



ప్రముఖ విద్యావేత్త, శ్రీనిధి విద్య సంస్థల అధినేత మోతుకూరి దేవేందర్ రా వు 50వ జయంతి వేడుకలు శుక్రవారం పొనుగోడు గ్రామంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రావు కుమారుడు మోతుకూరి నితిన్, పొనుగోడు సర్పంచ్ బిక్షపతి, బెజ్జం రమేష్, కొండయ్య, మోతుకూరి వేణు, మోతుకూరి శ్రీను, మోతుకూరి యుగేందర్, మోతుకూరి శ్రీకాంత్, అల్లోజు సత్తయ్య తదితరులు దేవేందర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఓటర్ అవగాహన ర్యాలీ...

గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం సేఫ్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన వేదుల గుండా విద్యార్థులు చే ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రధాన కూడలి వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీని డిఆర్‌డిఓ సన్యాసయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ హరిప్రసాద్ తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, ఐసిడిఎస్ సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, విద్యాశాఖ నోడల్ అధికారి చీర బిక్షపతి, మండలఅధికారులు వైద్యశాఖ,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో గల జమా మసీద్‌లో శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముస్లింలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ సోదరులు యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



భాస్కర్ నామినేషన్‌కు తరలిన సీపీఎం శ్రేణులు

నవతెలంగాణ-గార్ల

దళారులకు పోరాటా దారులకు మధ్య జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో వామపక్ష అభ్యర్థులను అధిక మెజార్టీతో ఓట్లు వేసి ప్రజలు గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రజలను కోరారు. సీపీఎం మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న గార్లం పట్టణానికి చెందిన పాలడుగు భాస్కర్ నామినేషన్ కార్యక్రమానికి మండలానికి చెందిన సిపిఎం, సిఐటియు శ్రేణులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, గార్ల ప్రముఖులు భారీ సంఖ్యలో శుక్రవారం మధిర నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఎం పార్టీని ఈఅసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపించేందుకు అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కార్మిక సంఘం నాయకులు భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. నామినేషన్‌కు తరలివెళ్ళిన వారిలో జిల్లా, మండల నాయకులు బి.హరి నాయక్, కందునూరి కవితా, వి.పి వెంకటేశ్వర్లు, కె.ఈశ్వర్ లింగం,బి.లోకేశ్వరావు, ఐ.గోవింద్, ఎ.వీరాస్వామి, శ్రీను, సత్యవతి, జడ శ్రీను తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి


నవతెలంగాణ-గార్ల



పదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించి దొంగ హామీలతో ప్రజల ముందుకు వస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలను అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. స్థానిక న్యూడెమోక్రసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మనోహర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీల్లో గెలిచి వారి స్వప్రయోజనాల కోసం పార్టీలు మారారే నాయకులను ఓడించాలని కోరారు. పోడు భూముల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎన్‌డి అభ్యర్థి గెలుపు కోసం నవంబర్ 14వ తేదీన మండల కేంద్రంలో జరగను ఎన్నికల జనరల్ బాడీకి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో యం. వీరభద్రం, సిహెచ్ గణేష్,బి.మంగిలాల్, ఎం.మాన్య, శ్రీను,భద్రాజి, మంగన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భారీ ర్యాలీ

నవతెలంగాణ-మరిపెడ



కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థిగా రామచంద్రనాయక్ శుక్రవారం నామినేషన్ వేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు భారీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రామచంద్రనాయక్ నామినేషన్ వేస్తున్నారని తెలుసుకొని గ్రామాల ప్రజలు స్వతంత్రంగా తరలి వచ్చినట్లు రామచంద్రనాయక్ తెలిపారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, 6 గ్యారంటీల పథకం ప్రతీ ఇంటికి అందుతాయని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని కడుపులో పెట్టుకొని ఓటేసుకోవాలని ఆయన కోరారు. గ్రామగ్రామాన గడపగడపకు కాంగ్రెస్ కరపత్రం చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యకమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెద్ది రఘువీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రవికుమార్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, అజ్మీర శ్రీనివాస్ నాయక్, ఐలు మల్లు, వీరన్న, నియోజవర్గం నుండి తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు భారీ షాక్

- 500 మంది కాంగ్రెస్‌లో చేరిక




నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గుండగాని వేణు ఆధ్వర్యంలో 500 మందితో డాక్టర్ రామచంద్రనాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెద్ది రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువాలతో స్వాగతం పలికారు. రెడ్యానాయక్ కుటుంబ పాలనకు ప్రజలు విస్కి పోతున్నారని వారు ఆరోపించారు. మున్సిపాలిటీ పట్టణంలోని కాంగ్రెస్‌ని బలోపేతానికి కృషి చేస్తామని గుండగాని వేణు, గుండగాని వెంకన్న మరికొంతమంది వాగ్దానం చేశారు. పార్టీలో చేరిన వారిలో బీసీ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, మరిపెడ మాజీ కౌన్సిలర్ గుండగాని వెంకన్న, ముత్యం రాకేష్, కేయూ జేఏసీ నేతావత్ రవీందర్ నాయక్, చల్ల మల్ల పవన్, బండ మధు రెడ్డి, మక్కల ఎల్లయ్య బండారి వెంకన్న ,ముసుకుల వెంకన్న, అజ్మీర ప్రభుదాస్, నాగరాజు, లింగమూర్తి, రవి, మధు, వెంకటేశ్వర్లు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన పోరాడుతా..!

- కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ననావత్ భూపాల్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



గత 30 సంవత్సరాలుగా డోర్నకల్‌లో నియోజకవర్గాన్ని పాలించిన పాలకులు పట్టించుకోలేదని కిషన్ పరివార్ అధినేత కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి, కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల ప్రజలే బలమని, డోర్నకల్ భవిష్యత్తు కోసం వచ్చానని కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడ్డ భూపాల్ నాయక్ అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న తనకు టికెట్ ఇవ్వలేదన్నారు. ఆధికారం కోసం రాలేదన్నారు. డోర్నకల్ నియోజకవర్గ భవిష్యత్తు కోసం వచ్చనన్నారు.ప్రజల కోసం నేను పోటీ పడుతున్నాని అన్నారు. నియోజకవర్గంలో 18 వేల నిరుద్యోగులు ఉన్నారని వారి భవిష్యత్తు కోసం ఏ రాజకీయ పార్టీ పట్టించుకోలేదన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో నిరుద్యోగులంతా రాజకీయ నాయకుల చెప్పు చేతల్లో ఉన్నారని వారందరూ బయటకు వస్తే ఉపాధి కల్పించే బాధ్యత నాదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతన్నలకు ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. మా సత్తా ఏమిటో నామినేషన్ వేసే సందర్భంగా తరలివచ్చిన ప్రజలను చూస్తేనే బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిందన్నారు. దాన్ని చూసి ఓర్వలేక నా పైన మా నాయకుల పైన పోలీసులు అక్రమ కేసుల్లో ఇరికించారని, చట్టాలు, కోర్టులపై పూర్తిగా అవగాహన ఉందని, భవిష్యత్తులో మేము చేసే ప్రజా చైతన్యానికి ఎన్ని కేసులు పెడతారో ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్న వారిని తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ ఇంఛార్జీలు హరి బాబు, మండల ఇన్చార్జిలు ఎడెల్లి వెంకన్న, కారంపూడి వెంకటేశ్వర్లు, గుగులోతు భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు వర్ధన్నపేట ఎస్సీ (107) రిజర్వుడ్ నియోజకవర్గం నుండి అభ్యర్థుల నుండి ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు వేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు వివిధ పార్టీల, స్వతంత్ర అభ్యర్థుల నుండి మొత్తం 26 మంది అభ్యర్థుల నుండి 40 నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ తెలిపారు.

ఫార్మసీ విద్యార్థికి ప్రొఫెసర్ సమ్మయ్య చేయూత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఫార్మసీ మూడవ సంవత్సరం విద్యనభ్యసిస్తూ ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినికి ప్రొఫెసర్ గాదె సమ్మయ్య రూ.40 వేల ఆర్థిక చేయూతనందించారు. ఈ సందర్భంగా తన గురువు ప్రొఫెసర్ మండ సారంగపాణి స్ఫూర్తితో ఆయన చేతుల మీదుగా గురువు జన్మదిన సందర్భంగా ప్రొఫెసర్ గాదె సమ్మయ్య చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి, డాక్టర్ నాగరాజు, కాంట్రాక్టు లెక్చరర్స్, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు సహకరించండి

- వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ



రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించాలని వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు కోరారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి కేఆర్ నాగరాజు విచ్చేసి సిపిఐ,ప్రజా సంఘాల నాయకులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో నిరంకుశ, నియంతత్వ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అణిచివేతకు, వివక్షతకు గురయ్యారని అన్నారు. ప్రజా ధనాన్ని కేసీఆర్ కుటుంబ సభ్యులు దోపిడీ చేసి ప్రజల నెత్తిపై లక్షల కోట్ల రూపాయల భారం మోపారన్నారు. పేదల తరుపున పోరాడే కమ్యూనిస్టు పార్టీ తనకు సంపూర్ణ సహకారం అందిస్తే తాను నిరంతరం పేదలకు అందుబాటులో ఉంటానని అన్నారు.సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ కేఆర్ నాగరాజు ఉన్నత విద్యావంతుడని, అధికారిగా ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన వ్యక్తి అని, ఆయన గెలుపు ప్రజలకు మేలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ గెలుపునకు సిపిఐ కార్యకర్తలు సంపూర్ణ సహకారం అందిస్తారన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, సమన్వయ కర్త సాయిని నరేందర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, శ్యామ్ సుందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు గునిగంటి శ్రీనివాస్, దుగ్గి అచ్యుత్ కుమార్, పిల్లి కార్తీక్, సాంబశివరావు గౌడ్, చింత నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆత్మకూర్



చల్లా ధర్మారెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై చేస్తున్న అవమానాలు, అరాచకాలు తట్టుకోలేకనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు కారు దిగి ఇతర పార్టీలలో చేరుతున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి అన్నారు.శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యులు రేవూరి శ్యాంసుందర్ రెడ్డి, పెంచికలపేట సొసైటీ డైరెక్టర్ కోడూరి రమేష్‌తో పాటు మరి కొంతమంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అలాగే ఆత్మకూరు,అక్కంపేట గ్రామానికి చెందిన యువకులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్, బిక్షపతి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యాల శ్రీనివాస్, ఎంపీటీసీ భయ్యా రమ రాజు, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, గట్టు వేణు గౌడ్, భయ్యా పైడి కళ్యాణ్, జిట్ట మధు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరు

నవతెలంగాణ-గీసుగొండ



కాంగ్రెస్, బీజేపీ చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి అన్నారు. వరంగల్ మహానగరంలోని 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామంలో ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ పరకాల నియోజక వర్గ ప్రజల ఆశీస్సులు ఉన్నత వరకు చల్లా గెలుపు ఎవరు ఆపలేరన్నారు.గతంలో కాంగ్రెస్ అధికారంలో వున్న అభివృద్ధి, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక చేసిన అభివృద్ధిని ప్రజలే గమనించాలన్నారు. అధిష్టానం నుండి అధిక నిధులు తీసుకు వచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందన్నారు. ఈ నెల 30 నజరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పరకాల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకులు కొండ రాధ,రేణుక, మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం, డివిజన్ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట



నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, రేణుగుంట్ల సధయ్య, ఎంపిటిసి గొట్టిముక్కల స్వాతి విష్ణు, మాజీ సర్పంచ్‌లు జిన్నా రాజేందర్, లోకలబోయిన సమ్మయ్య, దొంగరి అనిత, అశోక్, కొమ్మల సదానందం, సంతోష్, నాని, రాజశేఖర్, దిలీప్, కుమార్, సన్నీ, మహేందర్, రాకేష్, శివ, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పరకాల



తొలి భారత విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు దేశంలో ఉన్న మేధావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఇందిరాదేవి, ఓదెలు, కుమారస్వామి, సంజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ శుక్రవారం 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో బిఆర్ఎస్ నాయకులు గ్రామ బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ మాట్లాడుతూ విలీన గ్రామాలకు అధిక నిధులు కేటాయించి పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత ఆరూరి రమేష్ కే దక్కుతుందన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి ఆరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : సింగపురం ఇందిర

నవతెలంగాణ-ధర్మసాగర్



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. శుక్రవారం మండలంలోని దేవనూరు, సోమదేవరపల్లి, ముప్పారం, నారాయణగిరి గ్రామాలలో ఇంటింట ప్రచారాన్ని ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీల పాలనలో ప్రజలకు ఓరగాపెట్టింది ఏమీ లేదని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పడక ముందు టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని అమ్మ సోనియా అమ్మకు ఇచ్చిన మాట నిలుపెట్టకపోవడం మొదటుగా కెసిఆర్ వ్యక్తిత్వాన్ని తేటతెల్లం చేస్తుందని దుయ్యబట్టారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం అని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని,డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని, ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని కల్లబొల్లి మాటలతో స్వార్థపూరితమైన కుటుంబ పాలనకు నిలువెత్తు సాక్షంగా చెప్పవచ్చని ఆరోపించారు. రాష్ట్రంలో 9 ఏళ్ల వారి మాయ మాటలతో గారెడిచేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ నియంత పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. వీరు ఇచ్చిన ఏ ఒక్క మాటను ఇప్పటివరకు నెరవేర్చలేదని, వారి కమిషన్ల కోసం కాలేశ్వరం ప్రాజెక్టు లాంటివి మిషన్ భగీరథ పథకం లాంటివి ప్రవేశపెట్టి అరచేతిలో ప్రజలకు వైకుంఠ అని చూపిస్తూ టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని ఇక సహించేది లేదని, తన నామినేషన్ కూడా వేయకుండా ప్రజలు తిరగబడ్డారని గుర్తు చేశారు.తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సుఖాలు అనుభవిస్తున్నది బీఆర్ఎస్ పార్టీఅని మండిపడ్డారు. తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసీఆర్,ప్రజలను మసిబూసి మారేడు కాయ చేసి మోసం 2009 సంవత్సరం నుండి నేటి వరకు స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి,రాజయ్య ఇద్దరు కలిసి రహస్య ఒప్పందాలు చేసుకొని బయటికి మాత్రం విభేదాలు ఉన్నట్లు ప్రజలను మోసం చేస్తు మభ్యపెడుతున్నారన్నారు. వీరిద్దరూ తోడు దొంగలేనని వీరి మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇలాంటి మోసపు మాటలతో ప్రజలు మరువక ముందే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎలక్షన్లలో టిఆర్ఎస్, బిజెపిలను చిత్తుగా ఓడిస్తున్నదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి బహుమానంగా తెలంగాణ రాష్ట్రంలో 90 సీట్లు గెలిచి,ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గుర్రపు ప్రసాద్, బిసి సెల్ అధ్యక్షుడు పెసర వెంకటేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భైరపాక దివాకర్, ఇందిరక్క యువసేన పొదుపు సంఘం అధ్యక్షుడు గంటే రాజ్ కుమార్, ధర్మాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను సాయిపేట, జోగల రాజేందర్, కరుణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సికరాజు, సారయ్య, శశి కుమార్, హరీష్, వంశీ,సుధాకర్, భరత్, సందీప్, కిషన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పను.. మడమ తిప్పను..అభివృద్ధిలో రాజీపడను

- వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట నియోజకవర్గన్ని అభివద్ధి చేయడంలో మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదని వర్ధన్నపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం చెన్నారం, కషాగూడెం, కడారిగూడెం, రామోజి కుమ్మరి గూడెం, రాందాన్ తండా, చంద్రు తండా, నల్లబెల్లి, ఉప్పరపల్లి గ్రామలలో ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున డప్పులతో కోలాటాలతో పూలమాలలతో ఆరూరి రమేష్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ అభివద్ధి విషయంలో తాను వెనుకడుగు వేసేది లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవకముందు వర్ధన్నపేట ఎలా ఉందో..? ఎమ్మెల్యేగా గెలిచినాక ఎలా ఉందో..? ప్రజలు గమనించాలని కోరారు. ఒకనాడు నియోజకవర్గంలో గుంతల రోడ్లు నేర్రలు బారిన భూములు సాగు తాగునీరు లేక ప్రజలు మైళ్లకొద్దీ మంచినీటి కోసం బిందెను తలపై పెట్టుకుని వెళ్లిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కానీ ఎమ్మెల్యేగా గెలిచినాక 2014 నుండి ఇప్పటివరకు 10 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో రూ. 4354 కోట్లతో పలు అభివృద్ధి , సంక్షేమ పనులు పూర్తి చేయడం జరిగిందని గ్రామాల్లో సిసి రోడ్లు పాఠశాల భవనాలు గ్రామపంచాయతీ బిల్డింగులు మహిళా భవనాలు, కుల సంఘాలు భవనాలు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. సీఎం కేసీఆర్ కేటీఆర్ సహకారంతో తాను వర్ధన్నపేట ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం లభించిందన్నారు.ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ప్రజలు గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందని ఆసరా పెన్షన్లు రైతుబంధు కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్టు లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన లాగానే మరిన్ని పథకాలు కేసీఆర్ నాయకత్వములో ప్రవేశపెట్టుకుని తెలంగాణ రాష్ట్రాన్ని నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయగానే ఆసరా పింఛన్ల పెంపకం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పారు. ఎన్నికలవేళ కొత్త మొకాలు నియోజక వర్గంలో తిరుగుతున్నాయని 20 రోజులు మాత్రమే వాళ్ళు నియోజకవర్గంలో ఉంటారని ఎన్నికలు అయిపోయాక కనీసం ఇటు చూసేనాధుడు కూడా ఉండడని..ఈ పది సంవత్సరాల కాలంలో నియోజక అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతున్నానీ కేసీఆర్ ఆశీర్వాదంతో మరొకసారి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని నియోజకర్గ ప్రజానీకం పెద్ద ఎత్తున ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,జిల్లా రైతు బంధు అధ్యక్షురాలు లలితా యాదవ్, జిల్లా ఆత్మ చైర్మన్ గోపాల్ రావు,ఎంపిపి అప్పారావు,జెడ్పీటీసీ బిక్షపతి,పాక్స్ చైర్మన్ రాజేశ్ కన్నా,మార్కెట్ చైర్మన్ స్వామీ రాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ర్యాలీలతో ట్రాఫిక్ అంతరాయం



- ఒకే రోజు రెండు పార్టీల ర్యాలీలకు పర్మిషన్
- ఇబ్బందులు పడిన వాహనదారులు
- ఎట్టకేలకు ముగిసిన నామినేషన్ ప్రక్రియ

నవతెలంగాణ-వరంగల్

శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు ముగిసింది. బిజెపి భారీ ర్యాలీతో ఎంజిఎం సర్కిల్‌కు చేరుకునేసరికి సుమారు నామినేషన్ల గడువు పది నిమిషాలు ఉండడంతో అభ్యర్థులు పరుగులెత్తుకుంటూ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయముకు హడావుడిగా వెళ్లారు. ఇది ఇలా ఉంటే పోలీసుల అత్యుత్సాహంత వరంగల్ కార్పొరేషన్ ఎంజిఎం సర్కిల్లో భారీకేడ్లు పెట్టి జనాన్ని అనుమతించగా పోయేసరికి ఆసుపత్రికి వెళ్లాలంటే పలువురు చాలా ఇబ్బంది పడ్డారు. ఇరుప్రక్కల ఉన్న దుకాణాలను పోలీసులు మూసివేశారు. ఒకే రోజు బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ర్యాలీకి పోలీసు అధికారులు అనుమతులు ఇవ్వడం వల్ల ఎంజిఎం సెంటర్ నుండి కాశీబుగ్గ వరకు వివిధ కాలనీ నుండి స్థానికేతరులు సైతం రోడ్లలోని కూడళ్లలో జనాలు రోడ్లమీదనే నిలబడడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ఎంజీఎం నుండి కాశీబుగ్గకు వెళ్లాలంటే సుమారు గంటల తరబడి రోడ్లమీదనే వాహనదారులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీవ్ర అనారోగ్యానికి గురైన రోగులు అంబులెన్స్‌లో వెళ్లాలన్నా కూడా ఎంజీఎంలోకి వెళ్లేందుకు అంబులెన్స్‌ను పంపడానికి నిరాకరించారు. తద్వారా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొదటగా హెడ్ పోస్ట్ ఆఫీస్ పోచం మైదాన్ ఎంజీఎం సర్కిల్ వరకు బీఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా బిజెపి వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ మీదుగా భారీ ర్యాలీ చేశారు. రెండు ప్రధాన రాజకీయ పార్టీలు ఒకేరోజు ర్యాలీ నిర్వహించడంతో తమ బలబలాలు నిరూపించుకో వడానికి బీఆర్ఎస్, బిజెపి ఒక్కొక్కరికి 200 నుండి 300 వరకు రూపాయలు ఇస్తామని చెప్పారని ఇంత దూరం వచ్చినా డబ్బులు ఇస్తారో లేదో అని వచ్చిన జనాల నుండి గుసగుసలు వినిపించాయి. శుక్రవారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ర్యాలీలకు వచ్చిన వృద్ధులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు పోలీసుల బందోబస్తు మధ్య శాంతియుతంగా నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో మొదటి శకం ముగిసింది. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన,15వ తారీఖున విత్ డ్రా ఉంటాయని, ఏ ఏ అభ్యర్థులు బరిలో ఉంటారో తెలుస్తుందని సంబంధిత అధికారులు చెప్తున్నారు. ఏది ఏమైనా ప్రచారాలు ఎవరికి వారే చేసుకుంటూ తమ పార్టీని గెలిపించాలని వివిధ అభ్యర్థులు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఏ పార్టీ వారు తూర్పులో పీఠం దక్కించుకుంటారో..? వేచి చూడాల్సిందే.

వ్యవసాయానికి నై నై... ప్రచారానికి సై సై...

- వ్యవసాయానికి నై నై ప్రచారానికి సై సై
- రాజకీయ ప్రచారంలో మహిళల జోరు హుషారు

నవతెలంగాణ-పరకాల



బంగారు తెలంగాణ రాష్ట్ర సాధనకై ఆహార్నిశలు శోధించి సాధించి తెచ్చుకున్న తెలంగాణలో వ్యవసాయమే పెద్ద పండుగఅంటూ అనునిత్యం వ్యవసాయ రంగానికి చెందిన కుటుంబ సభ్యులు కూలీలు రెకడితే డొక్కాడని పరిస్థితిలో వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తూ అభివృద్ధి చెందుతున్న సమయంలో చేతికివచ్చే పత్తి, మిర్చి తోటలు పెడుతూ వరి కోతల కస్తున్న సమయంలో పంట పొలాల్లో ఎంతో రద్దీగా ఉండే నారి మహిళా లోకం నేడు రాజకీయ నాయకుల స్వార్థ స్వలాభంతో మాపార్టీ గెలుపుకై ప్రచారానికి రావాలంటూ నాయకుల ప్రోద్భలంతో వ్యవసాయ పనులను సైతం పక్కనపెట్టి వ్యవసాయానికి రాజకీయ ప్రచారానికి సయ్యంటూ వస్తున్న మహిళల పట్టణ కేంద్రానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారానికి నాయకులు ఎప్పుడెప్పుడు వస్తారు అంటూ ఎదురు చూస్తూ వారిచ్చే ముడుపులకే జై జై కొట్టు చేతి ఖర్చుల పంటలను అందిపుచ్చుకోకుండా వారిచ్చే డబ్బే శరణ్యమా అనే ధీమాతో ప్రచార ప్రచారానికి వస్తున్న మహిళల స్థితిగతులు ఎండ వేడికి మంచినీళ్ల తాకిటికి ఆకలి ఆకలి కేకలు కోర్చి ఆటోలో ట్రాలీలో ఊరు గాని ఊరికి వచ్చి ప్రచారం చేస్తే ఎప్పుడు ఏం జరుగుతుందో అంటూ ప్రాణాలను సైతం గుప్పిట్లో పెట్టుకొని ఐదారు కిలోమీటర్లు నడిస్తే 200 అందయనే దిగులుతో వెలుగు తిరుగుతున్న వైనం మహిళల్లో స్పష్టంగా కనబడుతుంది మరికొంత మహిళ లోకం రెండు మూడు గంటలే కదా ప్రచారం అవుతదని రాజకీయ నాయకులు మహిళా ప్రచారానికే పెద్ద పీట వేస్తున్నారు. ప్రచారానికి పోతే రెండు మూడు వందలు వస్తాయి టైం పాస్ కి వచ్చే మహిళలు సైతం లేకపోలేదని వాదనలు మిన్నంటుతున్నాయి అసలు మహిళా లోకం అంటే నాయకులకు అంత చులుకు ప్రచారమా మహిళలన చూ ఇక మారదేమో అంటూ కొందరు అసహ్యించుకునే సంర్భాలు సైతం లేకపోలేదు మరికొ మరికొందరు మహిళలు వద్దులు వికలాంగులు పసితల్లులు సైతం ప్రచారానికి వస్తే డబ్బు వస్తది ఆ పూట ఇల్లు గడుస్తది అనేవారు సైతం లేకపోలేదు ఏ పార్టీ ప్రచారానికైనా నారీ మహిళల లోకమే ఆదర్శం గెలుస్తదన్న ధీమా అందుకే మహిళల నిజాయితీ ప్రచారానికి ఉపయోగపడుతుందని నాయకులకు విజయ ధీమ కలిగిస్తుందని నమ్మకం సైతం ఉందని ప్రచారం జోరుగా వినబడుతుంది నేటి రాజకీయ నాయకుల ప్రచారానికి వ్యవసాయ పనులకు మహిళా కూలీలు వ్యవసాయానికి డుమ్మా కొట్టి రాజకీయ ప్రచారమే జై జై అంటూ ప్రచారం చేస్తూ ఏ పార్టీ అయితే ఏంది అయితే మాకు ఏంది మాకు కావాల్సింది పైసా పైసా ప్రచారం సై ప్రచారమే జై జై రాజకీయ ప్రచారానికి సై సై అంటూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పసి తల్లులు, యువత ప్రచారమే సై సై అంటూ జై కొడుతున్న తరుణం రాజకీయ నేస్తం.

తూర్పులో బీఆర్ఎస్‌కు భారీ షాక్..?

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి డిప్యూటీ మేయర్ రిజ్వన షమీంతో పాటు మరో ఏడుగురు బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి కార్పొరేటర్లు, అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నవీన్ రాజ్ ‌రేవంత్ రెడ్డి సమక్షంలో నేడు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గురువారం రాత్రి ఓ అసమ్మతి కార్పొరేటర్ ఇంట్లో మీటింగ్ జరిగిందని ఎలాగైనా టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు పలువురు వరంగల్ తూర్పులో బహిరంగ చర్చ కొనసాగుతుంది. గతంలో కూడా అసమతి కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడెందుకు ఓ సమావేశం పెట్టుకున్నారని గతంలో చర్చ సాగింది. వారిని బుజ్జగించేందుకు మంత్రి కేటీఆర్ వద్దకు పిలిపించి మాట్లాడించిన అసమ్మతి కార్పొరేటర్‌లో నరేందర్ పట్ల వ్యతిరేకత మాత్రం తగ్గలేదని ముహూర్తం కోసం ఇప్పటివరకు వేచి చూశారని గుసగుసలు వినవస్తున్నాయి. ఒకవేళ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరినట్లయితే బీఆర్ఎస్‌కి భారీ షాక్ కలుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. డిప్యూటీ మేయర్‌తో పాటు ఏడుగురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నవీన్ రాజ్ కాంగ్రెస్‌లో కలవడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తూర్పులో చర్చ కొనసాగుతుంది. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతారా..? లేదంటే బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతారో వేచి చూడాల్సిందే..!

దందాలు, దౌర్జన్యాలకు కేరాఫ్ బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-నడికుడ



దందాలు దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా బీఆర్ఎస్ నేతలు ఉన్నారని పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నడికుడ మండలం రామకష్టాపురం, కంఠాత్మకూరు, ధర్మారం, కౌకొండ, సర్వాపూర్, నర్సక్కపల్లి, రాయపర్తిలో పర్యటించిన రేవూరి మాట్లాడుతూ అభివృద్ధిని పట్టించుకోకుండా, ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. చల్లా ధర్మారెడ్డికి ఆస్తులు కూడబెట్టుకోవడం మీదఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఈసారి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ రాజ్యంతోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని, హస్తానికి ఓటు వేస్తేనే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని చెప్పారు. ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రేవూరి వంటి మంచి నేతను ఎన్నుకోవాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి భారీ విజయాన్ని సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నేత గన్నోజు శ్రీనివాస చారి, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, క్రార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే తెలంగాణ పీపుల్స్ జాక్ సమావేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ హరిత కాకతీయ ఏకశిల ప్రాంగణంలో శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం 10 ఏళ్ల పాలన, ప్రజల ఆకాంక్షలు - కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు జరుగనున్నట్లు విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ తెలిపారు. సభకు ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, తెలంగాణ పీపుల్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, మేధావులు, వివిధ వర్గాల ఉద్యోగులు, సామాజిక వర్గాల ప్రజలు ఈ సభలో పాల్గొని తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ప్రజలను చైతన్యం చేయడానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు.

దాడులు, దౌర్జన్యాలు చేస్తే క్రిమినల్ కేసులు

నవతెలంగాణ-ఆత్మకూర్



ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులు,ప్రజలు సహకరించాలని దాడులు దౌర్జన్యాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆత్మకూర్ సీఐ రవి రాజు అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవిరాజు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం కోసం ముందస్తుగా 5 గురు రౌడీషీటర్లను,15 మంది దొంగలను, 42 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులను, 51 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులను, 8 మంది బీజేపీ నాయకులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. అలాగే మహిళలపై ఆకత్యాలకు, శారీరక నేరాలకు పాల్పడిన 26 మందిని బైండ్ ఓవర్ చేసినట్టు సిఐ రవిరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాప్ యజమానులు 63 మందితో పాటు లక్ష పదివేల విలువగల మద్యంను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేసి బైండ్ ఓవర్ చేసామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు నుంచి 2 లక్షల 65 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.మొత్తం 210 మందిని బైండోవర్ చేసామని.. ఇంకా సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సిఐ రవిరాజు హెచ్చరించారు. అన్ని పార్టీల నాయకులు, మండల ప్రజలు ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీసులకు సహకరించాలని కోరారు.

చల్లాకు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని సోంమ్లతండా, చింతలపల్లి గ్రామాల యువనాయకులు కాంగ్రెస్ పార్టీని వీడుతూ బిఆర్ఎస్‌లో చేరారు. పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి న్యాయకత్వంను బలపరుస్తూ,సంగెం మండలంలోని చింతలపల్లి, సోంమ్లతండ గ్రామాల నుండి కాంగ్రెస్ యువజన నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ చల్లా కు మద్దతు తెలుపుతూ చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్లో చేరారు. చల్లాను భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో చింతలపల్లి నుండి ఆలకుంట జంపయ్య, కుమార్, కుందాపురం నాగేశ్వరరావు, శివరాత్రి సుధాకర్, చింతల రామారావు, వల్లేపు నవీన్, చింతల రాజుకుమార్, విజేందర్, శివరాత్రి రంజిత్, పోశాల రాజు, బర్ల రాకేష్, వల్లెపు అశోక్, అనిల్, అల్లేపు క్రాంతికుమార్, సోంమ్లతండ నుండి బానోత్ వెంకన్న, తారచంద్రు, రాజేందర్, గణేష్, బోడ వినోద్, గుగులోతు దేవ,పాల్యి విజయ్,బానోతు సింహాద్రి,భూక్యా సురేష్, బానొత్ సప్తగిరి,తేజా రాథోడ్, సంతోష్ కుమార్,ప్రవీణ్, గుగులోతు అఖిల్‌లతో పాటు 100 మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొమ్మ పావని యుగేందర్, నరసింహా స్వామి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేటలో నామినేషన్ల జోరు



నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి చివరి రోజు కావడంతో వర్ధన్నపేట ఎస్సి (107) శాసనసభ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి స్థానిక సంస్థల జిల్లా దనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే కు అందజేశారు. శుక్రవారం నామినేషన్ పత్రాలను సమర్పించిన వారిలో కంజర్ల శ్రవణ్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా వడ్డెపల్లి విజయ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి)అభ్యర్థిగా, ఆరూరి రమేష్ భారత రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) తరుపున ఆవాలా రాధికా రెడ్డి, 64 వ డివిజన్ కార్పొరేట్, కొండేటి శ్రీధర్ భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరుపున కొండేటి ఎలీషా , జోగు శ్యామ్ స్వతంత్ర అభ్యర్థిగా , ఇసం పల్లి నగేష్ స్వతంత్ర అభ్యర్థిగా, కొండేటి శ్రీధర్ భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరుపున రిటర్నింగ్ అధికారి శ్రీమతి అశ్విని తానాజీ వాకడే , అడిషనల్ కలెక్టర్ కి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

విద్యార్థులకు ప్రశ్నలనిధి పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పొరల్లా సమ్మక్క-వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు పొరల్లా సమ్మయ్య తన సొంతగా పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల కు సంబంధించిన ప్రశ్నలనిధి పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భముగా హెచ్ఎం రాపాక సదానందం మాట్లాడుతూ 100 శాతం ఫలితాలకై ఉపాధ్యాయ బృందం పనిచేస్తుందని, ఇటువంటి ప్రోత్సహకాలతో పేదవిద్యార్థులకు మరింత చేయూత నందుతుందని తెలియచేసారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్నభోజనం, ఏకరీతి దుస్తులు వంటి సదుపాయాలను అందిస్తున్నదని, విద్యార్థులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభ్యసన మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాతల తరుపున పొరల్లా రవీందర్, ఉపాధ్యాయులు సదానందం, రమణారావు, అనిల్ పాల్గొన్నారు.

ఆధిపత్యం కోసం భారీగా జన సమీకరణలు







నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక సమరంలో మొదటి అంకం అయినా నామినేషన్ల పర్వం వరంగల్ తూర్పులో రసవత్తరంగా ముగిసింది. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో నామినేషన్ల ముగింపు రోజైన శుక్రవారం ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ల లోనే భారీ జన సమీకరణతో రోడ్లను కిక్కిరిసిపోయేలా చేసి బల ప్రదర్శనను చూపించే ప్రయత్నం చేశారు. నువ్వానేనా అనే రీతిలో పోటాపోటీగా సాగిన నామినేషన్ల పర్వంలో బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్, బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు వేల మందితో భారీ ర్యాలీతో బల్దియా కార్యాలయంలో నామినేషన్లను దాఖలు చేశారు.

శివనగర్ నుండి బీఆర్ఎస్ ర్యాలీ.....

తూర్పు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమం విజయోత్సవ ర్యాలీని తలపించేలా నిర్వహించారు. తూర్పులోని వివిధడివిజన్ల కార్పొరేటర్ల ఆధ్వర్యంలో వేలాదిగా కార్యకర్తలు శివానగర్ లోని ఎమ్మెల్యే నరేందర్ నివాసానికి చేరుకోగ ఉదయం 9 గంటలకు ఆయన నివాసం నుండి ప్రారంభమైన ర్యాలీ అండర్ బ్రిడ్జి,పోస్టాఫీస్, వరంగల్ చౌరస్తా, మండిబజార్, పోచమ్మ మైదాన్, ఎంజీఎం కూడలి వరకు కళాకారుల ము త్యాల మధ్య, బాణాసంచాల మెరుపులతో, డప్పు, సప్పుళ్లతో కార్యకర్తల నినాదాలతో హోరెత్తింది. ఎంజీఎం కూడలికి చేరుకున్న నరేందర్‌కు కార్యకర్తలు భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అక్కడి నుండి కాలినడకతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ దాఖల కేంద్రానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

ఓ సిటీ నుండి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ర్యాలీ. ...

బారాస అభ్యర్థి నన్నపనేని నరేందర్ ర్యాలీ జరుగుతుండగానే బిజెపి తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తన నివాసం ఓ సిటీ నుండి వేలాది మందితో ర్యాలీగా బయలుదేరారు కాశిబుగ్గ మీదుగా పోచమ్మ మైదాన్ ఎంజిఎం కూడలి వరకు భారీ జన సమీకరణతో చేరిన ఆయన కళాకారుల ఆటపాటలతో డిజె సౌండ్ లతో నామినేషన్ను దాఖలు చేశారు.

కానరాని ఎన్నిక ప్రవర్తన నియమావళి...

ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి అనేది తప్పనిసరి అయితే నామినేషన్ల చివరి రోజు తూర్పు లో ఎక్కడ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు అనేది కానరాలేదు. వేలాదిగా జన సమీకరణతో రోడ్లు కిక్కిరిసిపోవడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగి వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుకుంటూ వెళ్ళారు. వాహనదారు లు చుట్టూ తిరుగుకుంటూ గల్లీల రోడ్ల గుండా పోతు ఎక్కడుంది ఎలక్షన్ కోడ్ అంటూ నిట్టూర్చుకుంటు పోవడం చర్చనీయాంశంగా మారింది.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాహితీ రుణాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని ఏపీజీవీబీ ఇల్లంద శాఖ మేనేజర్ శ్రీనివాస్, సెర్ప్-డిఆర్డిఏ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ గోలి కొమురయ్యలు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో సరస్వతీ గ్రామైక్య సంఘం సభ్యురాలు పోలపల్లి భాగ్యలక్ష్మి కుటుంబానికి పీఎంఈజీపి స్కీం ద్వారా ఏపీజీవీబీ బ్యాంక్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మెన్స్ పార్లర్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్, స్త్రీ నిధి మొదలగు సంస్థల ద్వారా పొందిన రుణాలను సక్రమంగా చెల్లించి సభ్యుల ఆర్థిక బలోపేతానికి కషి చేయాలని కోరారు. తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించినట్లయితే వారు వివిధ వ్యాపారాలను ఏర్పాటు చేసుకొనుటకు గ్రామీణ పేదరిక నిర్మూలనసంస్థ సహకారంతో పీఎం ఎఫ్ఎంఈ, పిఎంఈజీపి ద్వారా 30శాతం (సబ్సిడీ) రాయితీ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ ఇల్లంద బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, సిసి కొమరయ్య, వివో ఏలు తక్కలపల్లి శోభ, పద్మావతి, కత్తి స్రవంతి, రామ, రమ్య, మమత, కొండేటి సుమన్, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సే రైటింగ్‌లో మైరాకు బంగారు పతకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సే రైటింగ్ జిల్లాస్థాయి పోటీలలో మట్టెవాడ లోని ఎస్ఆర్ డాటన్స్ పాఠశాలకు చెందిన అలీజమైరా బంగారు పతకం సాధించారు. ఈసందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ తుమిక హారిక మాట్లాడుతూ ఎస్సేరైటింగ్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని అలీజ మైరా బంగారు పతకం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కాగా మైరా తండ్రి మహమ్మద్ అహ్మద్ పాషా ఎంజీఎం హాస్పిటల్ వద్ద టీ దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

శ్రీసాయి విజ్ఞాన భారతిలో దీపావళి వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో శుక్రవారం దివాళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి దివాళి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అ నంతరం విద్యార్థులు దీపాలను వెలిగించి బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రోజా రెడ్డి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలసలతో బీఆర్ఎస్‌లో పెరుగుతున్న జోష్

నవతెలంగాణ-ఖానాపురం

నియోజకవర్గంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివద్ధి పనులకు ఆకర్షితులైన పలు కుటుంబాలు శుక్రవారం పెద్ది ఆధ్వర్యంలో గులాబీ పార్టీలోకి చేరారు. ప్రతిపక్ష పార్టీల నుండి వలసలతో బిఆర్ఎస్ పార్టీ లో చేరడంతో పార్టీ దూకుడు పెరిగి భారీ ఎత్తున ప్రచారానికి జనాలు తరలివస్తున్నారు. ప్రజలు పెద్దికి మద్దతు పలుకుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తారని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాలలో కొనసాగిన ప్రచారంలో బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్‌ను అధిక మెజారిటీతో గెలిపించి అభివద్ధిని కొనసాగించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, సర్పంచ్ లు వల్లపు సోమయ్య భూసరమ అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

నగర పరిధి లోని కాకతీయ యూనివర్సిటీ ఏరియాలో పైప్‌లైన్ లీకేజీ కారణంగా కేయూసీ ఫిల్టర్ బెడ్‌లో శనివారం నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డీఈ రవి కుమార్ తెలిపారు. శనివారం విద్యారణ్యపురి, కుమార్‌పల్లి, రెడ్డికాలనీ, రాయపుర, పద్మాక్షి, కాకతీయ కాలనీ, ముచ్చర్ల, పెగడపల్లి, భీమారం, చింతట్టు, వంగపహాడ్, గుండ్ల సింగారం, పలివేల్పుల ప్రాంతాల్లో నీటి సరఫరా జరగదని ఆ ప్రాంత వాసులు సహకరించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎల్లగౌడ్

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మోడెం ఎల్లగౌడ్‌ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమిస్తున్నట్లుగా ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తెలిపారు. అనంతరం నియామక పత్రాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మోడం ఎల్లగౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని తెలిపారు.

చిరు వ్యాపారాలతోనే ఆర్థికాభివృద్ధి

నవతెలంగాణ-పర్వతగిరి

చిరు వ్యాపారాల తోనే ఆర్థికాభివద్ధి చేకూరుతుందని పర్వత గిరి సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రం లో శుక్రవారం నూతనంగా గోల్డ్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మాడుగుల రాజు, పర్వతగిరి గ్రామ బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ఆరోగ్య కేంద్రాల్లోసిబ్బంది ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వైద్యసేవలందించాలని వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ కాజీపేట వెంక టరమణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్రిస్టియన్ కాలనీ, గిరిప్రసాద్‌నగర్ బస్తీ దవాఖానతో పాటు చింతల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందించే ఆరోగ్య సంరక్షణ సేవలను పర్యవేక్షించడానికి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఉద్యోగుల హాజర పట్టికను పరిశీలించిన అనంతరం అక్కడ గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలను సమీక్షించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ద్వారా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వివిధ కార్యక్రమాల పనితీరును అడిగిన ఆయన, ఫార్మసీ స్టోర్ లో నిల్వ ఉన్న మందులు, ఐఎల్ఆర్ లో ఉన్న వ్యాక్సిన్ల స్థితిగతులను , కోల్డ్ చైన్ మెయింటెనెన్స్ టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, గర్భిణీ శ్రీ నమోదు దగ్గర్నుంచి ప్రసం అయేంతవరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా హైరిస్‌గా గుర్తించిన గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి ప్రసవ సమయంలో అన్ని రకాల సేవలు అందిస్తూ అందుబాటులో ఉన్న ఆసుపత్రికి ప్రసవం కొరకు పంపించాలని, తద్వారా తల్లి బిడ్డల క్షేమంగా ఉంటారని, టీ హబ్ సేవల గురించి, ఎన్సిడి కార్యక్రమం గురించి, వ్యాధి, నిధులు, టీకాల గురించి అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలను చేయాలని, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, ఆదేశించారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నదిలీప్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించాలి : నన్నపునేని



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానని ఎమ్మెల్యేగా మరొకసారి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయంకు మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, శాసనసభ మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , బొల్లం సంపత్ కుమార్ చేరుకొని అనంతరం మరొక సెట్ నామినేషన్‌ను ఆర్వోషేక్ రిజ్వాన్‌బాషా కు అందజేశారు. అనంతరం తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి అండదండలతో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశానని మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. మాజీ మంత్రి బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, బీసీ, మైనార్టీ రుణాలు అందజేశామన్నారు. కెసిఆర్ కిట్లు, సౌభాగ్య లక్ష్మి, వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అందెందుకు కేసీఆర్ కషి చేశారని అన్నారు. అదేవిధంగా ఆసరా వికలాంగుల, పెన్షన్లు, చేనేత, బీడీ కార్మికుల పింఛన్లు పెంచేందుకు మేనిఫెస్టోలో పెట్టాడన్నారు. మరొకసారి మూడవసారి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, ఎలగం సత్యనారాయణ, చింతాకుల అనిల్, కావటి కవిత, సురేందర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు మూడురోజులు సెలవులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కు దీపావళి పండుగ పురస్కరించుకుని వ్యాపారస్తుల కోరిక మేరకు మూడురోజులు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి కష్ణమీనన్ రావు తెలిపారు. నెక్కొండ మార్కెట్ కు 11న శనివారం,12 ఆదివారం, 13 సోమవారం అమావాస్య ఉన్నందున మార్కెట్ కు సెలవులు ఉన్నందున మార్కెట్ కు సరుకులు తీసుకురావద్దన్నారు. 14న మంగళవారం మార్కెట్లో క్రయవిక్రయాలు జరపబడును కావున రైతు సోదరులు గమనించాలన్నారు.

అరూరి రమేష్ గెలుపు కోసం కృషి చేస్తాం

నవతెలంగాణ-పర్వతగిరి

త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకోసం కృషి చేస్తామని యాదవ సంఘం నాయకులు యాదవ సంఘం నాయకులు ఏర్పుల శ్రీనివాస్ యాదవ్, చీమల బిక్షపతి, దొనికి కొమురయ్య, బండిసాయిలు, నోముల రమేష్, గడ్డి యాకయ్య, ఇట్టబోయిన ఓంకార్ అన్నారు. మండలంలోని చౌటపల్లి, జమాల్‌పురం గ్రామాలకు చెందిన యాదవ సంఘం సొసైటీ సభ్యులందరూ శుక్రవారం కలిసికట్టుగా ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేసి రమేష్ ను అధిక మెజార్టీతో గెలిపిస్తామని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు.

పీఎంఎస్‌ఎస్‌వై ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న పీఎంఎస్ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి వెన్నెముకకు ఆనుకొని ఉన్న కణితిని విజయవంతంగా తొలగించారు. చెన్నారావుపేటకు చెందిన అనూష తీవ్రమైన నడుము నొప్పితో కదలలేని స్థితిలో కేఎంసీలోని సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లోని న్యూరోసర్జరీ విభాగాన్ని సందర్శించింది. న్యూరో సర్జన్ డాక్టర్ పి.నర్సింగరావు రోగిని పరిశీలించి ఎంఆర్ఐ స్కాన్ చేయించి వెన్నెముకకు కణితి ఉన్నట్లు గుర్తించారు. అన్నిపరీక్షలు నిర్వహించిన అనంతరం శుక్రవారం న్యూరో సర్జన్ డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, మత్తు వైద్యులు డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ చంద్రశేఖర్‌లు 2గంటలపాటు శ్రమించి క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తిచేసి కణితిని తొలగించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బందాన్ని వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వీ.చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్‌లు అభినందించారు. ఈ అరుదైన శస్త్ర చికిత్సలో నర్సింగ్ సూపరిండెంట్ సుశీల వనిత ఇతర సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ల గడువు పూర్తి

- **చివరి రోజు 29 మంది అభ్యర్థులు 34 నామినేషన్లు**

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ఎన్నికల కమిషన్ సాధారణ అసెంబ్లీ ఎన్నికల ప్రకటన చేయడంతో ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్ల ప్రత్యేక గడువు కేటాయించగా చివరి రోజు శుక్రవారం నా మొత్తం 29 మంది నామినేషన్లు దాఖలు చేయగా 34 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా చివరి తేదీ నవంబర్ 10 నాటికి మొత్తం నామినేషన్లు 61 కాగా ఇందులో 41 మాత్రమే అర్హులైనట్లు తెలిపారు.

చల్లా ధర్మారెడ్డి అవినీతి అక్రమాలే నా విజయానికి సోపానాలు

- **పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి**



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దోపిడీ,దౌర్జన్యాలు,అవినీతి, అక్రమాలే నా విజయానికి సోపానాలుగా నిలుస్తున్నాయని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు,టిఆర్ఎస్ నాయకులు హన్మకొండలోని రేవూరి నివాసములో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువకప్పి రేవూరి ప్రకాశ్ రెడ్డి స్వాగతించారు. పార్టీలో చేరిన మీ అందరిని నా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకొని మీ సేవకుడిగా పని చేసి మీ రుణం తీర్చుకుంటానన్నారు. పరకాల నియోజకవర్గంలో దాడులు దౌర్జన్యాలు గుండాయిజం, రౌడీయిజాన్ని లేకుండా చేస్తానన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి గెలిచిన నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ పథకాలను అందించి నిరుపేదలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, జడ్పిటిసి రాధిక రాధికా రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు జనగాం రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కష్ణమూర్తి ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

సొంత గూటికి చేరుతున్న పార్టీ శ్రేణులకు ఆరూరి ఆహ్వానం



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామానికి చెందిన యువత ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన సుమారు 30 మంది యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యువతకు డబ్బుల ఆశ చూపించి కొనుగోలు చేయాలని చూస్తున్నారని అరూరి రమేష్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. పార్టీలో చేరిన వారిలో బబ్బులు, శ్రీనివాస్, మల్లేశం, మహేందర్, రమేష్, రాజు, యాకయ్య, రాజ్ కుమార్, ఈశ్వర్, మహేష్, సంపత్, హరీష్, రాజిరెడ్డి, నిఖిల్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేష్, ఉప సర్పంచ్ బిక్షపతి, మండల యూత్ అధ్యక్షులు చందర్, మాజీ సర్పంచ్ రవీందర్, ఉప్పలయ్య, మస్తాన్, నాయకులు వంశీ, వేణు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన రాజారపు రాజు

ఐనవోలు : మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు రాజరాపు రాజు బీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో సొంత గూటికి చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజు శుక్రవారం ఒకరోజు లోనే సొంత గూటికి చేరుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బుల ఆశ చూపించి ప్రలోభాలకు గురిచేస్తూ కొనుగోలు చేయాలనీ చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్,నాయకులు చొక్కారెడ్డి, కర్ణాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే అరూరికి గెలుపుకు సోపానాలు

పర్వతగిరి : బీ ఆర్ ఎస్ మేనిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమ పథకాలే గెలుపుకు సోపానాలు అని దళిత సంఘం నాయకులు ధీమా వ్యక్తంచేశారు. మండలం లోని వడ్లకొండ గ్రామంలోని దళిత కాలనీలో శుక్రవారం వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం జోరుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, జంగిలి బాబు, మాజీ సర్పంచ్ బొట్ల కిట్టయ్య, జీడి గట్టయ్య, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ దామర ఆగయ్య, కందికట్ల ప్రవీణ్, రాపాక ప్రభాకర్, నాగుల బాబు, పిసరి వెంకటస్వామి, తుంగరాజు. బొట్ల భాస్కర్. పసుల శ్రీనివాస్ భోగి సాయిబాబు, పంజా వీరస్వామి, నూనె రాజు, గౌరారపు ఏకాంబరం, మునిగ కుమారస్వామి, చేదురి సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అమలు చేస్తారని టిపిసిసి సభ్యులు గండ్ర సత్యనారాయణరావు కూతురు గండ్ర అనూష అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో జి ఎస్ ఆర్ గెలుపు కోరుతూ ఆయన కూతురు అనూష కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, మారపల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, బాసాని శాంత రవి, తడుక కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థికి ప్రొఫెసర్ సమ్మయ్య చేయూత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఫార్మసీ మూడవ సంవత్సరం విద్యనభ్యసిస్తూ ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినికి ప్రొఫెసర్ గాదె సమ్మయ్య రూ.40 వేల ఆర్థిక చేయూతనందించారు. ఈ సందర్భంగా తన గురువు ప్రొఫెసర్ మండ సారంగపాణి స్ఫూర్తితో ఆయన చేతుల మీదుగా గురువు జన్మదిన సందర్భంగా ప్రొఫెసర్ గాదె సమ్మయ్య చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణి, డాక్టర్ నాగరాజు, కాంట్రాక్టు లెక్చరర్స్, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

పొన్నంకు అభివృద్ధి కనిపించడం లేదా

- జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కరీంనగర్లో గెలువ చాతకాక హుస్నాబాద్‌కు వచ్చిన పొన్నం ప్రభాకర్ గౌడ్కు పది సంవత్సరాల కాలంలో, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసిన అభివద్ధి కనబడడం లేదా అని అనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. శుక్రవారం టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రాష్ట్రాల కన్నా చివరి భాగంలో ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతం మెట్ట ప్రాంతంగా, పంటలు సరిగా పండక రైతులు వలసపోయేవారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేవాదుల కాలేశ్వరం నీటి ద్వారా రెండు పంటలు సమద్ధిగా పండిస్తున్నారని గుర్తు చేశారు. తెలివికల పొన్నం ప్రభాకర్ కు ఈ విషయం అర్థం కావడం లేదా అని ప్రశ్నించారు.

ఈ సమావేశంలో ఎంపీపీ మేకల స్వప్న, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, చైర్మన్‌శేషగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, హుజురాబాద్ మార్కెట్ డైరెక్టర్ తంగడ మహేందర్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం రవి, జంగం రాజు, అలకొండ రాజు, శ్రీకాంత్ యాదవ్, మహేష్, సుమన్ ఆర్యే, తదితరులు ఉన్నారు.

బాలల సంరక్షణ మనందరి బాధ్యత

- డీహెచ్ఈడబ్ల్యు అధికారి కళ్యాణి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బాలల సంరక్షణ మనందరి బాధ్యత అని డీహెచ్ఈడబ్ల్యు అధికారి కళ్యాణి అన్నారు. మండలంలోని చింతగట్టు క్యాంపు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని బేటీ పడావో ... బేటీ బచావో... కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల స్పెషలాఫీసర్ స్వప్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అబలలు కాదని సబలు అని వారి హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. బాలికల ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు స్వరూప, ప్రసూన, కల్పన, టీచర్లు రజనీ, స్వప్న, స్వరూప, శైలజ, పద్మ, మహేశ్వరి, కరాటే కోచ్ రేణికుంట్ల దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటకు చెందిన పలువురు యువకులు డివిజన్ అధ్యక్షుడు అయాల రాంరెడ్డి, శ్రీపతి మల్లేషం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు పార్టీ కండువాకప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రామకృష్ణ, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బందెల భద్రయ్య, వరంగల్ జిల్లా హాస్పిటల్ ఇన్చార్జ్ డాక్టర్ శ్రావణ్, హసన్‌పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 65వ డివిజన్ ఎస్సీసెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రేమ్, పవన్, విష్ణు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం



నవతెలంగాణ-కమలాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరుగ్యారెంటీల పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వోడితల ప్రణవ్ మరిపల్లి, మర్రి పల్లిగూడెం, జూజునూరుపల్లి, వంగపల్లి, పంగిడిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పులు కోలాటాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండపు చరణ్‌పటేల్, నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశినిఐలయ్య, తిప్పారపు యుగంధర్, వంశీ, జనగాని శివకృష్ణ, బిక్షపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజు మానవతా దక్పథంతో ఒక పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని పేదవారికి సహాయాన్ని అందించాలని ఉద్దేశంతో ఒక కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

కిట్స్‌లో ఘనంగా జాతీయ పారిశ్రామిక దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో శుక్రవారం జాతీయ పారిశ్రామిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కిట్స్ సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సెంటర్ ఫర్ ఐస్పైర్ ఆర్ఈ పిచ్ పర్‌ఫెక్ట్, పిచ్‌యువర్ విజన్, ఇన్‌స్పైర్ యువర్ విజన్ అనే పేరుతో నిర్వహించిన ఈ ఓపెన్ మైక్ ఈవెంట్ క్రియేటివిటీ స్పార్క్స్ ఈవెంట్ జరిగింది. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్‌ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ (సెంటర్ ఫర్ ఐస్పైర్ అర్ ఈ)లో విద్యార్థులు తమ వినూత్న ప్రారంభ ఆలోచనలను "పిచ్ పర్ఫెక్ట్" ఓపెన్ మైక్ ఈవెంట్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మన దేశానికి గుండె చప్పుడు అన్నారు. ఈ పిచ్ పర్ఫెక్ట్ కాంపిటీషన్ విద్యార్థి సంఘంలో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందిస్తుందన్నారు. తమ వినూత్న ప్రారంభ ఆలోచనలను మెరుగుపరచడానికి విలువైన సూచనలను ఈ ఈవెంట్ అందిస్తుందన్నారు. మంచి పారిశ్రామికవేత్తల కోసం పొటెన్షియల్‌ను ఆవిష్కరించడం, సజనాత్మకతను పెంపొందించడం, దూసుకుపోయే ధైర్యం, మార్పును స్వీకరించడం, నాయకత్వాన్ని రూపొందించడం, పునరుద్ధరణ చేయటం, అకడమిక్ ఫ్రేమ్‌వర్క్‌లో వ్యవస్థాపక సంస్కృతిని పెంపొందించడమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఐస్పైర్ ఆర్ ఈ హెడ్ ప్రొఫెసర్ కె.రాజా నరేందర్‌రెడ్డి, రూపేష్‌కుమార్, శ్రీమయి, మోక్షిత్, విష్ణు, శ్రావ్య, ప్రజ్ఞ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఐఐసి ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.సునీల్, ప్రతాప్‌రెడ్డి, అకడమిక్ జ్యూరీ సభ్యులు ఐఐసి కన్వీనర్, కె.అజిత్, ఇడిఎల్ కన్వీనర్, కె.కిషోర్‌కుమార్, ఐడియా ల్యాబ్ టెక్ కన్వీనర్ డాక్టర్ రాజు, డాక్టర్ చంద్రమౌళి, సమీర్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్‌వుడ్‌లో ఘనంగా ప్రారంభమైన వింటర్ స్పోర్ట్స్ కార్నివాల్ మీట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో శుక్రవారం వింటర్ స్పోర్ట్స్ కార్నివాల్ మీట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు నిర్వహించతలపెట్టిన స్పోర్ట్స్ కార్నివాల్ మీట్‌ను పాఠశాల డైరెక్టర్ గిర్రం భరద్వాజనాయుడు క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 10వ తరగతి బాలుర వాలీబాల్, బాలికల త్రోబాల్ పోటీలను ప్రారంభించారు.

ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటముల పట్ల సమదృష్టి కలిగి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగుతారని అన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఏకాగ్రత, లక్ష్యసాధన అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జనరల్ మేనేజర్ ఎ.ప్రభుకుమార్, అకాడమిక్ ప్రిన్సిపాల్ వివివి.నవీన్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపాల్ టి.పవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.సురేష్‌కుమార్, ఫైనాన్షియల్ ఆఫీసర్ షేక్‌రబ్బాని, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : ఇందిర

నవతెలంగాణ-వేలేరు

కాంగ్రెస్ పార్టీకి మండలంలో రోజురోజుకీ క్రేజ్ పెరుగుతోంది. మొన్న పీచర, మల్లికుదుర్ల నాయకులు నేడు వేలేరు, షోడశపల్లి తోపాటు వివిధ గ్రామాల్లోని ప్రముఖ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ పార్టీల్లో నుండి కాంగ్రెస్ పార్టీలోనికి భారీగా చేరికలు నేడు కమ్మరిపేట గ్రామం వేదికగా జరిగాయి. కమ్మరిపేట మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ కాం టెస్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇందిరా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అభివద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ గౌరవిస్తుందని అన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 500 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా నాయకులను, కార్యకర్తలను, పార్టీ శ్రేణులను కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పోలు తిరుపతి, కొలిపాక వెంకటేష్, ఎండి హరీఫ్, షోడశపల్లి ఉపసర్పంచ్ కీర్తి రమేష్, మల్లి కుదుర్ల దళిత బంధు గ్రహీత బట్టు సాగర్, లోక్యతండా కంటెస్టెంట్ సర్పంచ్ భుక్యా రాజు చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి సంపత్, ఎస్సి సెల్ అధ్యక్షులు జోడిమంతల సంపత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్, స్ట్రాటజీ కౌన్సిలింగ్ ఇంచార్జ్ పిన్నింటి తిరుపతి, యూత్ నాయకులు సలీం మాలిక్ బైరీ అనిల్ రణధీర్ రెడ్డి అత్తిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ పురోభివృద్ధి


- బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ పార్టీ పాలనతోనే నియోజకవర్గ పురోభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి మునిపల్లికి చెందిన ముదిరాజ్ యువశక్తి యూత్ అసోసియేషన్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో కొలిపాక చందు, కొలిపాక వెంకటేష్, ఉచిత రాము, ఉచిత పవన్‌కళ్యాణ్, ఉచిత రాజేష్, రాయిశెట్టి ప్రేమ్‌కుమార్, రమేష్, బండి అశోక్, మూర్తి, అర్జున్, నవీన్, ఉచిత ఉపేందర్, వేల్పుల రాజ్ కుమార్, తోపేలా వినయ్, సునీల్, సుమన్, చింటూతో పాటు పార్టీలో చేరిన యువతకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి స్వాగతించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గుగూలోతు దివ్యరాణిరాజునాయక్, ఆత్మ జిల్లా డైరెక్టర్‌లు పంజాల భూపాల్‌గౌడ్, దేవేంద్ర, డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, కర్ణాకర్, నాయకులు వేల్పుల నారాయణ, దార సారయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరూరికి గౌడ కులస్తుల మద్దతు



గ్రేటర్ వరంగల్ 65 డివిజన్ చింతగట్టుకు చెందిన గౌడ కులస్తులు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌కు సంపూర్ణ మద్దతు పలికారు. శుక్రవారం హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ కార్పొరేటర్ గుగూలోతు దివ్యరాణి రాజునాయక్, ఆత్మ హనుమ కొండ జిల్లా డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, గౌడ సంఘం అధ్యక్షుడు జనగాని రమేష్, ఉపాధ్యక్షులు మోటపోతుల రవీందర్ గౌడ్, ఎరుకొండ శంకరయ్య, బత్తిని సారయ్య గౌడ్, మొడెంలింగయ్య, జనగానీ మొగిలి, శ్రీనువాస్‌గౌడ్, మోటపోతుల వెంకటేశ్వర్లు గౌడ్, జనగాని బాల రాజు గౌడ్, జనగాని రాజు గౌడ్, జనాగని సజన్ గౌడ్, పో లెపల్లి మల్లేశం, రామచారి, సాగర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

ఆరూరికే మా మద్దతు ఆటో డ్రైవర్స్ యూనియన్

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు జన్ను కిషన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు అందరూ కలిసి ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కే తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తాళ్ల రవి, బోడ ప్రమోద్, మేకల కన్నయ్య, ఆరెపల్లి రాజు, గొర్రె సాంబయ్య, మట్టెడ శ్రీనాథ్ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో మైనర్‌ల వాహన డ్రైవింగ్

- మద్యపానంతో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల కేంద్రం బస్టాండులో శుక్రవారం మైనర్‌ల వాహన డ్రైవింగ్ తో స్థానికులు అవాక్కయ్యారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మైనర్‌లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులతో పా టు మైనర్‌లపై కేసులు నమోదు చేస్తామనిహెచ్చరికలు జారీ చేసినప్పటికి ఆవేమిపట్టని తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం పట్ల స్థానిక ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం హసన్‌పర్తి బస్టాండులో మద్యంసిసాతో ముగురు మైనర్లు ద్విచక్రవాహనంపై మద్యంసేవించి వెళ్లడంపై స్థానికులు ఆందోళనకు గు రవుతున్నారు. అంతేకాకుండా మద్యం సీసాతో ప్రభుత్వ పాఠశాలలోకి ద్విచక్రవాహనాన్ని మళ్లించేందుకు యత్నించగా పాఠశాల పనివేళలు కావడంతో తిరుగుముఖం పట్టడం అక్కడి వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, వాహన యజమానుల అలసత్వం మైనర్‌లు వాహనాల నడిపి ప్రమాదాలకు కారణమై వారి ప్రాణాలతో పాటు తోటి వారి ప్రాణాలకు ప్రమాదకారులుగా కావడం పట్ల స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. తల్లిదండ్రులు, వాహన యజమానులు తక్షణమే తమ పద్ధతి మార్చుకొని మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇస్తే వాహన యజమానులతో పాటు మైనర్‌లపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి హెచ్చరిస్తున్నారు.

కేసులు నమోదు చేస్తాం : ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి

శుక్రవారం హసన్‌పర్తి బస్టాండులో మద్యం సేవించి ట్రిపుల్ రైడింగ్ చేస్తూ మద్యంసీసాతో వాహనాన్ని నడిపిన మైనర్‌ల ఆచూకి కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. మైనర్‌లను గుర్తించి వాహన యజమానితోపాటు మైనర్లపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికల సునామి

నవతెలంగాణ-దామెర

శుక్రవారం దామెర మండలంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి సునామీలా చేరికలు జోరు జరుగుతున్నాయి.వరదల కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్న నాయకులదండును చూసి బీఆర్ఎస్ బేజార్ అవుతున్నది. రోజురోజుకు చేరికలపర్వం పెరుగుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. లాడెళ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 15 మంది , తక్కళ్లపాడు బీఆర్ఎస్ సర్పంచ్ బింగి రాజేందర్ ఆధ్వర్యంలో మరో 20 మంది కార్యకర్తలు, దామెరకు చెందిన ప్రముఖ న్యాయవాదిగంగిడి శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాదారపు రమేష్ మరో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, పూలపాక శ్రీనివాస్, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, దురుశెట్టి బిక్షపతి, ఉప సర్పంచ్ హింగె నాగేశ్వరరావు, బీరం సుధాకర్ రెడ్డి, బోరిగం స్వామి, ఆశోద రాజయ్య, నల్ల సుధాకర్, గురుజాల చంద్రారెడ్డి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ బిడ్డగా వస్తున్న అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-పరకాల

బీసీ బిడ్డగా వస్తున్న పరకాల నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి అని బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో పట్టణంలోని స్థానిక ఆర్డీఓ ఆఫీస్‌కు చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు నామినేషన్ పత్రాలను అందించారు. అనంతరం భారీ కాన్వాయ్‌తో స్థానిక అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ కూడలి వరకు భారీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి మాజీ మేయర్ రాజేశ్వరరావు నాయకులు డాక్టర్ విజయ చందర్‌రెడ్డి, సత్యనారాయణరావు, డాక్టర్ సంతోష్ కుమార్, మార్త బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి ప్రచార ర్యాలీలో ప్రధాన రోడ్లు ప్రజలచే దిగ్బంధం కావడంతో వాహనాల రాకకు ఇబ్బంది ఏర్పడడంతో ప్రభుత్వ అగ్నిమాప కేంద్రమైన వాహనం కారును ఢీకొట్టడంతో కొంత పాటు ధ్వంసం కావడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు ప్రమాద సంఘటనకు చేరుకొని ఎలాంటి నష్టం జరగకుండా ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే సమస్యను పరిష్కరించారు.

ఏకశిల హైస్కూల్‌లో 'ఎకో ఫ్రెండ్లి దీపావళి'



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారతీయ ధర్మానికి, సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను కాలుష్యరహితంగా జరుపుకోవాలని అవగాహన కలిగిస్తూ హన్మకొండ కేయూసీ రోడ్ లోని ఏకశిల హై స్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి దీపపు ప్రమిదలతో ప్రదర్శన ఇచ్చారు. దీపాలు పూలతో అలంకరించిన రంగవల్లులు అందరిని ఆకర్షించాయి. దీపావళి పర్వదిన విశిష్టను తెలియజేస్తూ ఆధునిక రసాయనాలతో రూపొందుతున్న బాణాసంచాను ఉపయోగించడం వల్ల కలుగుతున్న అనర్థాలను, వాటి వల్ల మానవాళికి కలిగే ప్రమాదాలను వివరించారు. 'ఎకో ఫ్రెండ్లీ దీపావళి'పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి విద్యార్థులను అభినందిస్తూ 'పర్యావరణానికి హాని చేయని బాణా సంచాను మాత్రమే ఉపయోగించి, కాలుష్యరహిత దీపావళిగా జరుపుకోవాలని' విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏకశిలవిద్యా సంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వేణుగోపాల్, స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, జ్యోతి, లిల్లీ, లక్ష్మి మౌనిక, వైశాలి, నాగలక్ష్మి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర గెలవాలని దర్గాలో పూజలు

నవతెలంగాణ-శాయంపేట

నవంబర్ 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి గెలవాలని మండలంలోని మైలారం గ్రామ శివారులోని కరిముల్లా సాబ్ దర్గాలో శుక్రవారం సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా నరసింహారెడ్డి, బత్తిని తిరుపతి, నూనె కిరణ్, దూదిపాల జోగిరెడ్డి, జనార్ధన్, ఇస్మాయిల్, అక్బర్ పాషా, యాకూబ్, రఫీ, సలీం పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.1లక్ష నగదు పట్టివేత



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని కొత్తగట్టు సింగారం వద్ద ఎస్సై దేవేందర్ శుక్రవారం పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వరంగల్ పట్టణానికి చెందిన భూపతి సుధాకర్ అతని కారులో హనుమకొండ నుండి పరకాల వైపు వెళ్తుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, ఎన్నికల కోడ్ విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా రూ.1లక్ష నగదు తీసుకొని వెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసి భూపాలపల్లి రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

మైలారంలో దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామ శివారులోని కరిముల్లా సాబ్ దర్గా ఉత్సవాలు గురువారం రాత్రి అట్టహాసంగా జరిగాయి. ముందుగా మైలారం గ్రామంలోని మహమ్మద్ రఫీ ఇంటి నుండి జెండాను డప్పు చప్పుళ్ల మధ్య దర్గా వద్దకు తీసుకెళ్లారు. ముస్లిం మత పెద్ద అబ్దుల్లా నేతత్వంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది నవంబర్ 9న ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు అక్బర్ పాషా తెలిపారు. దర్గా ప్రాంతంలో విద్యుత్ దీపాలు, త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో జనరేటర్ సహాయంతో హైమాస్ లైట్లు, మినరల్ వాటర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు రఫీ, యాకూబ్ పాషా, అంకుస్, రహీం, దావత్, ఇస్మాయిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.